## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 102 గురువారం, జూలై 11, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2

## పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై 18న తీర్పు

పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై 18న తీర్పు

గురజాల అదనపు జిల్లా కోర్టులో ముగిసిన వాదనలు



గుంటూరు(లీగల్): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేటు పోలింగ్ బూత్‌లో ఈవీఎం ధ్వంసం, కారంపూడి సీఐ నారాయణస్వామిపై దాడి సంఘటనలపై దాఖలైన కేసుల్లో ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్‌లో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ఈ నెల 18న కోర్టు తీర్పు ఇవ్వనుంది. ఈ పిటిషన్లపై గురజాల అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న గుంటూరు

2లో

## నిధుల కోసం భూముల తాకట్టా?

అలా చేస్తే పరిశ్రమలు ఎలా వస్తాయి?

మన యువతకు ఉద్యోగాలు ఎలా?

ప్రమాదకరమార్గాన్ని ఎంచుకున్న సర్కారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హాస్టళ్ల నిర్వహణ తీరుపై వ్యంగ్యాస్త్రాలు



హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక రంగాన్ని సరిగ్గా నడపడం చేతకాని రేవంత్ సరార్, ఇప్పుడు నిధుల సమీకరణ కోసం ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ పరిశ్రమల శాఖకు చెందిన రూ.20 వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు తనఖాపెట్టి రూ.10 వేల కోట్లు సమీకరించాలని భావిస్తున్నట్టు, దీనికి

2లో



## ముస్లిం మహిళలకూ భరణం

మతంతో సంబంధం లేదు.. సెక్షన్ 125 వారికీ వర్తిస్తుంది

భరణం మహిళల హక్కు.. దాతృత్వం ఎన్నటికీ కానేకాదు

ఇంటిబాగు కోసం మహిళలు చేస్తున్న త్యాగాన్ని గుర్తించాలి

భార్యకు ఆర్థిక సాధికారతను కల్పించాల్సిన బాధ్యత భర్తదే

ముస్లిం మహిళకు భరణంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

## 75 వేల కోట్ల పెట్టుబడికి బీపీసీఎల్ రెడీ

సచివాలయంలో సీఎం చంద్రబాబుతో సంస్థ సీఎండీ, ప్రతినిధుల భేటీ



- చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు5 వేల ఎకరాలు అవసరమని వినతి
- ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సమ్మతి
- 90 రోజుల్లో సమగ్ర ప్రణాళికతో రావాలని కంపెనీకి సూచన
- అక్టోబరుకల్లా పూర్తి ఫీజిబులిటీ రిపోర్టుతో వస్తామన్న ప్రతినిధులు
- రిఫైనరీకి బందరు అనువైన ప్రాంతం!
- ఇది సాకారమైతే 25 వేల మందికి ఉపాధి

అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఏపీలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ పారిశ్రామిక సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. దాదాపు రూ.75 వేల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో ఆయుల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు దిగ్గజ ప్రభుత్వ రంగ సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ముందుకొచ్చింది. చైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధులు బుధవారమిక్కడ వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ రెండు సంస్థల బృందాలతో వేర్వేరుగా భేటీ అయిన ఆయన.. తొలుత ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బీపీసీఎల్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టుకు 4-5 వేల ఎకరాల భూమి అవసరమవుతుందని వారు ఆయనకు

2లో




## భారత్ మాకు వ్యూహాత్మక భాగస్వామే!

వాషింగ్టన్: భారత్-రష్యా భాగస్వామ్య ఒప్పందాలు, ఇరు దేశాల మధ్య స్నేహం వంటి కీలక విషయాలపై అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. రష్యాతో భారత్ బంధంపై తాము ఆందోళన చెందుతున్నామని చెబుతూనే.. భారత్‌ను తాము వ్యూహాత్మక భాగస్వామ్య దేశంగానే పరిగణిస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు అమెరికా అధ్యక్ష భవనం అధికార ప్రతినిధి వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రెండు రోజుల పాటు రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే.

2లో

## డీజీపీగా జితేందర్..

హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రవిగుప్తా



## 2 నెలల్లో 'హైదరాబాద్ విజయవాడ' విస్తరణ

రైతులకు వీలైనంత ఎక్కువ మొత్తం దక్కేలా చూడండి

వారితో కలెక్టర్లే మాట్లాడాలి.. ఆర్ఆర్ఆర్ మొత్తానికీ ఒకే నంబరు

కేంద్రం, ఎన్‌హెచ్ఏఐతో వెంటనే త్రైపాక్షిక ఒప్పందం చేసుకోండి

ప్రత్యామ్నాయ భూములిచ్చి అటవీ భూములు తీసుకోండి

జాతీయ రహదారులపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌లో సర్వీస్ రోడ్లు,

అండర్‌పాసలు నిర్మించాలి: డిప్యూటీ సీఎం భట్టి

ఎన్‌హెచ్ఏఐ పద్మశ్రీ గ్రహీతలకు సీఎం సన్మానం

ఒక్కొక్కరికి రూ.25 లక్షల చెక్కు అందజేత



హైదరాబాద్: జాతీయ రహదారులకు భూమి సేకరించే విషయంలో మానవీయ కోణంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. తరతరాలుగా భూమినే నమ్ముకొని బతుకుతున్న రైతులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. పరిహారం విషయంలో రాజీ పడొద్దని సూచించారు. భూ సేకరణలో నిబంధనల ప్రకారం పరిహారం ఎంత ఎక్కువగా వస్తే, అంతమొత్తం రైతులకు దక్కేలా చూడాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. భూములు కోల్పోయే రైతులతో కలెక్టర్లే నేరుగా మాట్లాడి, వారిని ఒప్పించాలని చెప్పారు.

# ముస్లిం మహిళలకూ భరణం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: ముస్లిం మహిళలకు భరణం విషయంలో సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలు సీఆర్‌పీసీ సెక్షన్ 125 కింద తమ భర్త నుంచి భరణం కోరొచ్చని తెలిపింది. మతంతో సంబంధం లేకుండా వివాహితులందరికీ ఈ సెక్షన్ వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ మేరకు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం సంచలన తీర్పునిచ్చింది. సెక్షన్ 125 ఆఫ్ ది కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్‌పీసీ సెక్షన్ 125) వివాహితలకే కాకుండా మహిళలందరికీ వర్తిస్తుంది. ఆర్థికంగా పెట్టేస్థాయిలో ఉన్న వ్యక్తి.. తన భార్య, పిల్లలు, తల్లిదండ్రుల ఆలనాపాలనకు అవసరమైన ఖర్చు భరించాల్సిందే. సెక్షన్ 125 స్థూలంగా చెప్తున్నది ఇదే. మతంతో సంబంధం లేకుండా ఈ సెక్షన్ విడాకులు తీసుకొన్న అన్నివర్గాల మహిళలకూ వర్తిస్తుంది. ఈ సెక్షన్ కింద ముస్లిం మహిళలు కూడా విడాకులు ఇచ్చిన భర్త నుంచి భరణం కోరవచ్చు. భరణం ఇవ్వడం అనేది దాతృత్వం కానే కాదు. భరణం కోరడం మహిళల ప్రాథమిక హక్కు. భార్య తమపై మానసికంగా, ఇతర రకాలుగా ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని కొందరు భర్తలు గుర్తించడం లేదు. కుటుంబం, పిల్లల ఆలనాపాలన కోసం తన కెరీర్, ఉద్యోగాన్ని విడిచిపెట్టి ఎంతో మంది మహిళలు ఇంటికే పరిమితమవుతున్నారు. ఆమె త్యాగాన్ని ప్రతీ పురుషుడు గుర్తించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. భార్యకు ఆర్థిక సాధికారత కల్పించాల్సిన బాధ్యత భర్తపై ఉంటుంది. లింగ సమానత్వ సాధనకు.. వివాహితలకు ఆర్థిక భద్రత కల్పించాల్సిందే. కుటుంబ ఖర్చులకే కాకుండా.. భార్య వ్యక్తిగత అవసరాల కోసం ఆర్థిక వనరులనూ భర్త సమకూర్చాలి. ఉమ్మడి బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ షేరింగ్ వంటి పనులతో భర్త ఆమెకు ఆర్థిక సాంత్వన కల్పించాలి.

**ఏమిటీ కేసు?**

విడాకులు ఇచ్చిన భార్యకు నెలకు రూ. 20 వేల చొప్పున భరణం చెల్లించాలంటూ మహమ్మద్ అబ్దుల్ సమద్ అనే వ్యక్తిని కుటుంబ న్యాయస్థానం ఆదేశించింది. కోర్టు ఆదేశాలను అబ్దుల్ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశాడు. కుటుంబ న్యాయస్థానం ఆదేశాలను సమర్థించిన హైకోర్టు ధర్మాసనం.. పిటిషనర్ అభ్యర్థన మేరకు భరణాన్ని రూ.10 వేలకు తగ్గించింది. ఆరు నెలల్లోగా ఈ కేసు విచారణను పూర్తి చేయాలని ఫ్యామిలీ కోర్టుకు సూచించింది. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ.. పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ముస్లిం పర్సనల్ చట్టం ప్రకారం 2017లో తాము విడాకులు తీసుకొన్నామని, ముస్లిం విమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ డివర్స్) యాక్ట్, 1986 ప్రకారం.. సీఆర్‌పీసీ సెక్షన్ 125 పరిధిలోకి ముస్లిం మహిళలు రాబోరని వాదించాడు. సీఆర్‌పీసీ సెక్షన్ 125 ప్రకారం వచ్చే భరణంతో పోలిస్తే, ముస్లిం విమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ డివర్స్) యాక్ట్, 1986 కింద లభించే భరణం ఇంకా ఎక్కువని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించాడు. పిటిషనర్ వాదనలతో విభేదించిన అత్యున్నత ధర్మాసనం.. సీఆర్‌పీసీ సెక్షన్ 125 ప్రకారం విడాకులు తీసుకున్న భార్యకు భరణం చెల్లించాలంటూ ఆదేశించింది. విడాకులు ఇచ్చిన భార్యకు భరణం చెల్లించే కేసులు కొత్తవేం కాదు. 1985లో షా బానో కేసు ఇందులో ప్రధానమైంది.

## చిన్నారులు చనిపోతుంటే నిర్లక్ష్యమా..?

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు ఏం చర్యలు తీసుకోవాలన్న అంశంపై నిపుణుల కమిటీ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీకి ఆదేశాలు జారీచేసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటే రాష్ట్రమంతటా పరిష్కారం లభించినట్లేనా? అని ప్రశ్నించింది. సామాన్యుల ఆవాసాలు, మురికివాడలపైనా దృష్టి పెట్టాలని సూచించింది. ఈ అంశాన్ని ఓ పిటిషన్‌లా కాకుండా మానవీయకోణంలో చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. గత ఏడాది ఫిబ్రవరి 19న అంబర్‌పేట్‌లో ప్రదీప్(4), తాజాగా జూన్ 28న పటాన్‌చెరులో బిహార్ వలస కూలీల కుటుంబానికి చెందిన విశాల్(6) వీధి కుక్కల దాడిలో చనిపోయిన ఘటనలపై వచ్చిన కథనాలను హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. అలాగే వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదంటూ మరో ప్రజాప్రయోజన వ్యాజ్యంపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. స్టెరిలైజేషన్ కార్యక్రమం కొనసాగిస్తున్నామని, కుక్కల నియంత్రణకు కొత్త మార్గదర్శకాలు రూపొందించామని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసేందుకు మరింత గడువు ఇవ్వాలని కోరగా.. ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. పిల్లలు చనిపోతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో సహించబోమని.. వారం రోజుల్లో నిపుణుల కమిటీ వేస్తారా? మమ్మల్ని వేయమంటారా? అని ప్రశ్నించింది. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

## డీజీపీగా జితేందర్..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ జితేందర్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా, విజిలెన్స్ డీజీగా అదనపు బాధ్యతల్లో ఉన్న జితేందర్‌కు ప్రభుత్వం పూర్తిస్థాయి డీజీపీగా నియమించింది. బుధవారం ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం సాయంత్రం జీవో వెలువడ్డ కొద్ది సమయంలోనే జితేందర్ డీజీపీగా బాధ్యతలను స్వీకరించారు. ఆ వెంటనే సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌చార్జ్ డీజీపీగా కొనసాగిన రవిగుప్తాను ప్రభుత్వం హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) రవిగుప్తాను ఇన్‌చార్జి డీజీపీగా నియమించిన విషయం తెలిసిందే. రేవంత్‌రెడ్డి సర్కారు కొలువుదీరాక కూడా.. ఆయన కొనసాగారు. బుధవారం డీజీపీ బదిలీ ఉత్తర్వులు వెలువడిన గంటల వ్యవధిలో 15 మంది ఐపీఎసలను బదిలీ చేస్తూ మరో రెండు జీవోలు విడుదలయ్యాయి.

## భారత్ మాకు వ్యూహాత్మక భాగస్వామే!

22వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఒప్పందాలు చేసుకున్నారు. ద్వైపాక్షిక అంశాలపైనా సమగ్రంగా చర్చించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్-రష్యా యుద్ధంపైనా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్ష భవనం అధికార ప్రతినిధి, మీడియా కార్యదర్శి మేజర్ జనరల్ పాట్ రైడెర్ మాట్లాడుతూ..రష్యాతో భారత్ సంబంధాలు కొనసాగించినా.. భారత్ విషయంలో తమ వైఖరి మారబోదన్నారు.

# 75 వేల కోట్ల పెట్టుబడికి బీపీసీఎల్ రెడీ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారు. అవసరమైనన్ని భూములు కేటాయించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 90 రోజుల్లోగా ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన పూర్తి ప్రణాళికతో రావాలని కోరారు. అక్టోబరుకల్లా పూర్తి ఫీజిబులిటీ రిపోర్టుతో వస్తామని బీపీసీఎల్ ప్రతినిధులు తెలిపారు. విన్‌ఫాస్ట్ సంస్థ ప్రతినిధులు కూడా ఆయనతో సమావేశమయ్యారు. రూ.4 వేల కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీ కర్మాగారం ఏర్పాటుకు సంసిద్ధత తెలిపారు. కాగా.. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానమని సీఎం పేర్కొన్నారు. పై రెండు సంస్థల ప్రతినిధులతో సమావేశాల అనంతరం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'దేశంలోని తూర్పు తీరంలో ఉన్న ఆంధ్ర గణనీయమైన పెట్రో కెమికల్స్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈరోజు సీఎండీ కృష్ణకుమార్ నేతృత్వంలోని బీపీసీఎల్ ప్రతినిధులతో సమావేశమయ్యాను. ఆంధ్రప్రదేశ్‌లో చమురు శుద్ధి కర్మాగారం, పెట్రో కెమికల్ కారిడార్ ఏర్పాటుపై చర్చించాం. 90 రోజుల్లో వివరణాత్మక ప్రణాళిక, దాని సాధ్యాసాధ్యాల నివేదిక కోరాను. ఈ ప్రాజెక్టు కోసం దాదాపు 5వేల ఎకరాల భూమి అవసరమవుతుంది. ఎవరికీ ఇబ్బంది లేని పద్ధతిలో సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది' అని పోస్టు పెట్టారు. విన్‌ఫాస్ట్ సీఈవోతో కూడా చర్చలు జరిపానని, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని ఆహ్వానించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆ కర్మాగారం ఏర్పాటుకు అనువైన భూములను సందర్శించేందుకు విన్‌ఫాస్ట్ ప్రతినిధులకు అవకాశం కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బీపీసీఎల్‌కు ప్రస్తుతం ముంబై, కోచి, మధ్యప్రదేశ్‌లోని బీనాలో రిఫైనరీలు ఉన్నాయి. 2029 నాటికి ఈ సంస్థ సామర్థ్యాన్ని 45 మిలియన్ టన్నులకు పెంచుకునేందుకు వీలుగా మరో కొత్త రిఫైనరీని తూర్పు, పశ్చిమ తీరప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో ఎక్కడో ఒక చోట ఏర్పాటు చేయాలని యోచిస్తుండగా.. ఇటీవలే ఢిల్లీ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌దీపసింగ్ పురీని కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీని ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. దానికి కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన నేపథ్యంలోనే బీపీసీఎల్ ప్రతినిధులు బుధవారం అమరావతి సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. ఈ భారీ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే.. దాదాపు 75 వేల కోట్ల పెట్టుబడితో.. ఏడాదికి 12 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీని నాలుగేళ్లలో నెలకొల్పేందుకు బీపీసీఎల్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. రిఫైనరీ ఏర్పాటుకు బందరు ప్రాంతం అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి కూడా ఇక్కడే ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తున్నారు. ఇందుకు అవసరమైన భూములు అందుబాటులో ఉన్నాయని, రిఫైనరీ ఏర్పాటుతో బందరు ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందని, దాదాపు 25 వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన చెబుతున్నారు. రాష్ట్రంలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు బీపీసీఎల్ సిద్ధంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్ తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రితో బీపీసీఎల్ ప్రతినిధుల సమావేశం అనంతరం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రిఫైనరీ ఏర్పాటుకు మూడు ప్రాంతాలు పరిశీలనలో ఉన్నట్లు పేర్కొన్నారు. 90 రోజుల్లో బీపీసీఎల్ ప్రతినిధులు మళ్లీ సీఎం చంద్రబాబుతో సమావేశానికి వస్తారని, అప్పుడు రిఫైనరీని ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విన్‌ఫాస్ట్ ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో గానీ లేదా కృష్ణపట్నంలో గానీ ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీల తయారీ కర్మాగారాన్ని నెలకొల్పే అవకాశం ఉందని తెలిపారు. ఈ రెండు సంస్థలే కాకుండా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు భూమి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# 2 నెలల్లో 'హైదరాబాద్ విజయవాడ' విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో 'జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ)' పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై బుధవారం సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి మంజూరైన జాతీయ రహదారులకు భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువగా ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములిచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగాలకు ఒకే నంబరు కేటాయించాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరగా, సూత్రప్రాయంగా అంగీకరించారని రేవంత్ చెప్పారు. దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో తొలుత రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వం, ఎన్‌హెచ్‌ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పగా.. వెంటనే ఆ పని పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. ఇక ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం భూ సేకరణలో ఉన్న ఆటంకాలపైనా రేవంత్ ఆరా తీశారు. అలైన్‌మెంట్ విషయంలో కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించడంతో స్టే ఇచ్చిందని యాదాద్రి కలెక్టర్ హన్మంత్ తెలపగా.. స్టే తొలగింపునకు వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని సీఎం సూచించారు. నాగ్‌పూర్- విజయవాడ కారిడార్‌లో ఖమ్మం జిల్లాలో భూసేకరణ పరిస్థితి ఏ దశలో ఉందని రేవంత్ అధికారులను అడిగారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ అంశంపై మాట్లాడుతూ.. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి వెళ్తోందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని తెలిపారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం-అశ్వారావుపేట జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సూచిస్తున్నారని.. దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని తుమ్మల చెప్పారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అండర్ పాస్‌లు నిర్మించాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను కోరారు. దీంతోపాటు జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదనపై చర్చకు రాగా.. ఈ రెండు అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి చెప్పారు. గ్రావెల్ రోడ్లు నిర్మించడం వల్ల రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని సీఎం అభిప్రాయపడ్డారు. ఆర్మూర్- జగిత్యాల- మంచిర్యాల, విజయవాడ-నాగ్‌పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్యపైనా సమీక్షలో చర్చ జరిగింది. దీనిపై సీఎం రేవంత్ మాట్లాడుతూ.. అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలన్నారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారి పనులను త్వరగా ప్రారంభించాలని, విజయవాడ-నాగ్‌పూర్ రహదారి నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు. హైదరాబాద్-విజయవాడ రహదారి ఆరు వరసల విస్తరణకు భూసేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి కోరగా.. రెండు నెలల్లో ప్రారంభిస్తామని అనిల్ చెప్పారు.

# నిధుల కోసం భూముల తాకట్టా?

(మొదటి పేజీ తరువాయి)



మధ్యవర్తిగా ఒక మర్చంట్ బ్యాంకర్‌ను పెట్టి వారికి రూ.100 కోట్ల కమీషన్ ఇచ్చేందుకు సిద్ధమైనట్టు మీడియాలో వస్తున్న కథనాలను కోట్ చేస్తూ ఆయన బుధవారం ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. తెలంగాణ ప్రగతి శాశ్వతంగా కుంటుపడి, కొత్తగా పెట్టుబడులు, పరిశ్రమలు రాక, ఉద్యోగాలు రాక, మన బిడ్డలకు కొలువులు రాకుండా పోయే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కోకాపేట, రాయదుర్గం వంటి ప్రాంతాల్లోనే ఎకువగా ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని, అలాంటిచోట 400 ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు తనఖా పెట్టడం అనాలోచిత చర్య అని విమర్శించారు. రాష్ట్రంలో ఏడు నెలలుగా పారిశ్రామికరంగం స్తబ్దుగా మారిందని, కొత్తగా పెట్టుబడులు రావడం లేదని, ఉన్న కంపెనీలు కూడా ప్రోత్సాహం లేక పకచూపులు చూస్తున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన భూములను రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెడితే కంపెనీలు ఎలా వస్తాయని, కొత్తగా మన యువతకు ఉద్యోగాలు ఎట్లా వస్తాయని ప్రశ్నించారు.

**చిట్టెలుకలు, బల్లి పడిన టిఫిన్లు..**

'పురుగుల అన్నం. నీళ్ల చారు. బల్లిపడిన టిఫిన్లు.. చిట్టెలుకలు తిరిగే చట్నీలు' అని రాష్ట్రంలో హాస్టళ్ల దుస్థితిపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ పాలనలో హాస్టళ్లు దయనీయంగా మారాయని ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తంచేశారు. 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలంటే మొత్తానికి కాంగ్రెసోళ్లు వచ్చి పెద్ద మార్పే తెచ్చారు' అని ఎద్దేవా చేశారు. మొన్న భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో కలుషితాహారం తిన్న విద్యార్థి విషాదాంతం, నిన్న కోమటిపల్లి హాస్టల్లో ఉప్మాలో బల్లి పడి 20 మంది విద్యార్థులకు వాంతులు, సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ హాస్టల్‌లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో విద్యార్థుల బెంబేలు' అని సర్కారు హాస్టళ్ల తీరుపై విమర్శలు గుప్పించారు. విషాహారం పెడితే విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు? తల్లిదండ్రులకు భరోసా ఏది? అని ప్రశ్నించారు. హాస్టళ్లల్లో కలుషితాహారం వల్ల పిల్లలు దవాఖానల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. సర్కారు అస్తవ్యస్త విధానాలే ఇందుకు కారణమని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరచి భావి పౌరుల ప్రాణాలకు భరోసా ఇవ్వాలని సూచించారు.

## పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై 18న తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

నాలుగో అదనపు జిల్లా కోర్టు జడ్జి రుద్రపాటి శరత్‌బాబు వద్ద బుధవారం మధ్యాహ్నం ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. దీంతో తీర్పు వెలువరించేందుకు ఈ నెల 18కి వాయిదా వేశారు. పిన్నెల్లి తరఫున మాజీ ఏపీపీ, జగన్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సిట్ స్పెషల్ లీగల్ అడ్వైజర్‌గా పనిచేసిన ఇనకొల్లు వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. పాల్వాయిగేటు సంఘటన నుంచి కౌంటింగ్ తేదీ వరకు పోలీసులు ఈ కేసుల్లో స్తబ్ధుగా వ్యవహరించారని.. తొలుత ఎఫ్ఐఆర్‌లో లేకపోయినా తర్వాత దురుద్దేశపూర్వకంగా పిన్నెల్లిని నిందితుడిగా చేర్చారని తెలిపారు. సీఐ నారాయణస్వామిపై దాడి జరిగి ఉంటే ఆయన పోలీసు అధికారిగా ఉండి వెంటనే మెడికో లీగల్ కేసుగా ఎందుకు నమోదు చేయించలేదని, గాయంపై కూడా పోలీసులు అసత్యాలు చెబుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో జరిగిన చిన్న చిన్న ఘటనలతోనే ఆయనపై పోలీసులు రౌడీషీట్ తెరిచారని చెప్పగా.. రౌడీషీట్ రద్దుకు హైకోర్టుకు వెళ్లవచ్చు కదా అని న్యాయమూర్తి సూచించారు. ప్రాసిక్యూషన్ తరపున ఈ కేసుల్లో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన హైకోర్టు న్యాయవాది అశ్వినీకుమార్ వాదనలు వినిపించారు. పోలీసు అధికారులు ఎన్నికల తేదీన జరిగిన హింసలో కొంతకాలం స్తబ్ధుగా వ్యవహరించిన మాట వాస్తవమేనని, అయితే పాల్వాయిగేటు పోలింగ్ బూత్‌లో పిన్నెల్లి ఈవీఎంను పగలగొట్టడం ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయిందని.. దీనిని మీడియా ద్వారా అందరూ చూశారని తెలిపారు. సిటింగ్ ఎమ్మెల్యేగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీసు అధికారిపై దాడి చేయడం తీవ్రమైన చర్యగా అభివర్ణించారు. పోలీసుల దర్యాప్తునకు పిన్నెల్లి ఏమాత్రం సహకరించడం లేదని, ఎన్నికల రోజు తాను ఆ పోలింగ్ బూత్ వద్దకే వెళ్లలేదని అసత్యమాడుతున్నారని తెలిపారు. ఈ మేరకు దర్యాప్తు అధికారులు పిన్నెల్లిని విచారించే సమయంలో రికార్డు చేసిన ప్రశ్నావళిని, ఆయన ఇచ్చిన సమాధానాలను కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో మరి కొంతమంది నిందితులు తప్పించుకుని తిరుగుతున్నారని, వారిని కూడా అరెస్టు చేయాల్సి ఉందన్నారు. పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తునకు అవరోధం కలిగిస్తారని.. సాక్షులను ప్రభావితం చేస్తారని తెలిపారు. ఆయన బెయిల్ పిటిషన్లను కొట్టివేయాలని కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును ఈ నెల 18కి వాయిదా వేశారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్.... కొలుకుల జగన్

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి జులై 10

కూకట్ పల్లి జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని కూనమాలక్ష్మీనగర్ లో దాదాపు 9 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు బుధవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యుజిడి, సిసి రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. వెంకటేష్ గిరిబాబు ఎర్ర లక్ష్మయ్య మహంకాళి. దాసు. విట్టల్ ముదిరాజ్. గంగా సంతోష్. ప్రభాకర్. అంజయ్య. అధికారులు. గజేంద్ర బాబు. రవికుమార్. రిజ్వాన్. తదితరులు పాల్గొన్నారులి





## కూకట్‌పల్లి గ్రామ పెద్దలు స్వర్గీయ, కీ.శే. వడ్డేపల్లి నర్సింగ్ రావు 73వ జయంతి సందర్భంగా

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి జులై 10స్థానిక వివేకానంద కాలనీలో వారి కుమారుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తో కలిసి విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది.కూకట్ పల్లి అంటే వడ్డేపల్లి, వడ్డేపల్లి అంటే కూకట్ పల్లి అన్నట్టు, కూకట్ పల్లి గ్రామ ప్రజలతో, మరియు అన్ని పార్టీల రాజకీయ నాయకులతో వారికి ఉన్న సంబంధాలతో అందరిని సమానంగా చూస్తూ మరియు యువతను రాజకీయాల్లో ప్రోత్సహించే ఏకైక వ్యక్తి నర్సింగ్ రావు ని, అభిలాష్ రావు గుర్తు చేసుకున్నారు.



## బీజేవైఎం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కుమార్ యాదవ్

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి జులై 10 జన్మదినం సందర్భంగా కుమార్ ను కలిసి భరతమాత ఫోటో ను అందించి శుభాకాంక్షలు తెలిపిన బీజేవైఎం 124 డివిజన్ రాహుల్ కుమార్ నాయుడు మరియు బీజేవైఎం లీడర్స్ రవి, శివ, మధు , భరత్, యోగేష్ లు పాల్గొన్నారు



## కమ్యూనిటీ హాల్ ను సందర్శించిన కార్పొరేటర్

జనసముద్రం కూకట్ పల్లి ప్రతినిధి జూలై 10ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ పురం లో బస్తీ దవఖానపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో 40 లక్షల నిధులతో నిర్మించుకొని పూర్తయినటువంటి కమ్యూనిటీ హాల్ భవనాన్ని పరిశీలించిన ఏ ఈ పవన్ తో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కార్పొరేటర్ మాట్లాడుతూ ఓకే హాల్లో ఉర్దూ మీడియం తెలుగు మీడియం ఉండడం వల్ల పిల్లలకి చదువుకోడానికి ఇబ్బంది కలుగుతుందని పై ఫ్లోర్ కూడా వేసి ఉర్దూ మీడియం మరియు తెలుగు మీడియం విరివిగా క్లాసులు తీసుకునే విధంగా కమ్యూనిటీ హాల్ రూములు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా బస్తీ దవాఖాన కు కూడా రోజు దాదాపు 100 మంది ప్రజలు వారు హెల్త్ చెకప్ గాని టాబ్లెట్లు కొరకు రావడం జరుగుతుందని డాక్టర్లతో చర్చించగా తెలిసింది. అభివృద్ధి విషయంలో కానీ సంక్షేమ విషయంలో కానీ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల కష్టాలు తీరుస్తున్నామని చెప్పడం జరిగిందిఈ కార్యక్రమంలో గౌస్ శౌకత్ ఇమ్రాన్ సలీం అన్వర్ కెసర్ అస్మత్ సంతోష్ పాల్గొన్నారు

# ప్రజా పాలన దరఖాస్తులలో తప్పుల సవరణకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి.

### ప్రజా పాలన దరఖాస్తుల వివరాల నమోదులో తప్పులు తడకలు

### ఆఫిసుల చుట్టు తిరుగుతు అవస్థలు పడుతున్న లబ్దిదారులు.





జనసముద్రం న్యూస్ జూలై 10 మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ యలమంచిలి వేంకటేశ్వర రావుజిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి గార్ల మండల స్థానిక సమస్యలపై ఎంపీ ఓ గారిని కలవటం జరిగింది.గత మూడు నెలల క్రితం ప్రజా పాలన దరఖాస్తులలో జరిగింది తప్పిదాలను సవరించాలని కోరటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మండల అభివృద్ధి అధికారితో మాట్లాడుతు..గత మూడు నెలల క్రితం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రజా పాలనలో ఉచిత విద్యుత్, పెన్షన్, గ్యాస్, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బరోసా మొదలగు వాటికి ఆర్జులు దరఖాస్తు చేసుకోవటం జరిగింది.కాని అట్టి దరఖాస్తుల వివరాల నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు ఇవ్వటం వల్లన వారు లబ్ది దారుల వివరాలను తప్పులు తడకలుగా నమోదు చేయటం జరిగింది.దిని ములంగా అనేక మంది పెద ప్రజలకు లబ్ది దారులు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ రాక ,నానా ఇబ్బందులూ పడుతున్నారు .ఇట్టి పైవిషయంపై ఈ రోజు గార్ల మండల ఎం పి ఓ రజిని గారిని వివరించటం జరిగింది.ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెలియజేయాలని కోరడం జరిగింది గార్ల పెద్ద చెరువు కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని గార్ల మండల ఎమ్మార్వో ను కోరడం జరిగింది.గార్ల మండల రైతంగానికే తల మాణిక్యం అయినా గార్ల పెద్ద చెరువు గత కోంత కాలంగా కబ్జకు గూరౌతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదు అని అడగటం జరిగింది.వెంటనే చెరువు కబ్జా దారుల పై శాఖ పరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి గార్ల మండల అధ్యక్షులు జంపాల శ్రీనుజనరల్ సెక్రటరీ దేవా ఆజ్మిర రాము తదితరులు పాల్గొన్నారు.

# సీసీ టీవీ కెమెరాలు ప్రారంభించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### -హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు




యాదాద్రి భువనగిరి జిల్లా జులై.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బుధవారం రోజు ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేజ్ కమ్యూనిటీ 16 వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాల ప్రారంభోత్సవానికి దాతగా ముందుకు వచ్చిన డా,,క్లబ్ డైరెక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రారంభించారు. పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి సభ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారు మాట్లాడుతూ వైర్ లెస్ సీసీ టీవీ కెమెరాలు గ్రామ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఒకే సీసీ టీవీ కెమెర 100 మంది పోలీసులతో సమానం అన్నారు.అధునాతనమైన టెక్నాలజి ఉపయోగించి వైర్ లెస్ సీసీ టీవీ ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రామ ప్రజలు సహకరిస్తే మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి,క్లబ్ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్,ఎండి అనిఫ్ మెహమన్ క్లబ్ భువనగిరి అధ్యక్షులు, గవర్నర్ సింగమైన నర్సింగ్ యాదవ్,న్యూ క్లబ్ చైర్మన్ యెంపల్ల బుచ్చిరెడ్డి,అసిస్టెంట్ గవర్నర్ యెంపల్ల వెంకట్ రెడ్డి,మాజీ అధ్యక్షులు సద్ది వెంకట్ రెడ్డి,కార్యదర్శి పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి,సెంట్రల్ క్లబ్ చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి,చైర్మన్ పార్ట్నర్షిప్ గవర్నర్ పక్కీరు కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్,మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష మాజీ వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.సీసీ కెమెరాలను ప్రారంభించిన అనంతరం ముఖ్య అతిథులకు క్లబ్ డైరెక్టర్,డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ శాలువాలతో సత్కరించి మెమొంటో లను అందజేశారు.



## ప్రతినిత్యం అందరికీ అందుబాటులో హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి జులై 10 కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్య కర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పెండింగ్ పనులను పూర్తి చేసి నూతన పనులను శంకుస్థాపన చేపడతానని తెలియజేశారు.



## ఎంపీటీసీ సేవలు అభినందనీయం

జన్నారం మండల విలేఖరి, జనసముద్రం న్యూస్, జూన్ 10

జన్నారం మండలంలోని పోన్కల్ ఎంపిటిసి హరిణి మధుసూదన్ రావు సేవలు అభినందనీయమని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వి.రఘునాథ్ రావు అన్నారు. ఎంపీటీసీ హరిణి మధుసూదన్ రావు పదవీకాలం ముగియడంతో బుధవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఎంపీటీసీ దంపతులను ఆయన శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు గోలి చందు, పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 10

జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని జన్నారం మండల ఎంపీడీవో శశికళ సూచించారు. బుధవారం సాయంత్రం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు పడుతున్న దృష్ట్యా అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే మంచినీటి బావులను క్లోరినేషన్ చేయించాలని ఆమె ఆదేశించారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలి

జన సముద్రం కుకట్ పల్లి ప్రతినిధి జూలై 10తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ..హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలోకార్పొరేటర్ శ్రీమతి.పూజిత జగదీశ్వర్ గౌడ్ , శేరిలింగంపల్లి జోన్ యు బి డి సిబందితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని,ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చని తెలంగాణకు మనం ప్రతినబునాలన్నారు,వన మహోత్సవంలో అందరిని భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు .ఏ.రేవంత్ రెడ్డి గ తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..



## పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి వేతనాలు పెంచాలి

### ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు

ఎల్కతుర్తి జులై 10 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు ఈ విధంగా మాట్లాడారు..గ్రామపంచాయతీ లోని పారిశుద్ధ్య కార్మికులు నిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ తమ సేవలు అందిస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. చాలీ చాలని జీతాలతో కార్మికుల కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారింది నిత్యవసర ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలన్నారు. నిత్యం గ్రామంలోని మురికిని శుభ్రం చేసే కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వాలన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదరికంలో ఉండే కార్మికులకు ప్రతి నెల సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు అధిక వడ్డీకి అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సి వస్తుందన్నారు. అప్పుల పాలై కార్మికుల కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నారు.నిత్యము శ్రమించే కార్మికులకు సెలవు దినాలు లేక ఇబ్బంది పడుతున్నారు నెలలో నాలుగు సెలవు దినాలు కల్పించాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి పేద వర్గాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్పందించి పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని బొంకూరి రాజు అన్నారు.



# రైతులకు పశుగ్రాస విత్తనాలు అందజేత

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 10

జన్నారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ పశుగ్రాస విత్తనాలను అందజేశారు. బుధవారం సాయంత్రం జన్నారం పట్టణంలోని పశు వైద్యశాల ఆవరణలో పలువురు రైతులకు ప్రభుత్వం సరఫరా చేసిన పశుగ్రాస విత్తనాలను ఆయన అందజేశారు. పశుగ్రాస విత్తనాలు కావాల్సిన రైతులు తమను సంప్రదించాలని డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్కైలాబ్ కు 45 ఏళ్లు

## 1979 జూలై 11న స్కైలాబ్ ఉపగ్రహాన్ని కూల్చిన రోజు గుర్తుగా.



కరీంనగర్(జనసముద్రం న్యూస్): స్కైలాబ్ అనే ఉపగ్రహం గతితప్పడంతో అది కూలిపోనుందని దీని ప్రభావం జిల్లాపైనా పడనుందని అప్పుడు రేడియోలు, వార్తా పత్రికల్లో కథనాలు వచ్చాయి. దీంతో ప్రజలు భయానికి విందులు, వినోదాలు చేసుకున్నారు. ఇక చనిపోతున్నామని కన్నీళ్లు పెట్టుకున్నారు. విలువైన సామగ్రిని బావులు, గోతులు, ఇళ్ల గోడల్లో భద్రపరుచుకున్నారు. మరికొందరు ఉన్నవి తక్కువ ధరలకే విక్రయించి జల్సాలు చేశారు. 1979 జూలై 11న స్కైలాబ్ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సముద్రంలో కూల్చివేయడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. గండం గడిచిందని వార్తలు రావడంతో ప్రజలంతా మళ్లీ కొద్ది రోజులు విందులు, వినోదాలు చేసుకుని పునర్జన్మ పొందామని ఆనంద పడ్డారు. స్కైలాబ్లయ్యారు..దేశ ప్రజలంతా ఉపగ్రహం కూలుతుందని గడగడ లాడిన రోజున పలువురు జన్మించడంతో వారందరికి స్కైలాబ్ అని నామకరణం చేశారు భయాందోళనకు గురైన వారందరు పునర్జన్మ అనుకుంటున్న సమయంలో జన్మించిన వారిలో చాలా మందికి స్కైలాబ్ అని పేరు పెట్టారు. వీరు పుట్టిన వేళ బతికి బయట పడ్డామని తీపిగుర్తుగా పేరు పెట్టడంతో ఇప్పటికి చాలా గ్రామాల్లో స్కైలాబ్ అనే పేరుగల వారు దర్శనమిస్తున్నారు. జ్యోతిష్య శాస్త్ర రీత్యా పలువురు కొందరు పేరు చివర స్కైలాబ్ అని పెట్టుకున్నారు.. ఈ సందర్భముగా కందుల స్కైలాబ్ (జర్నలిస్టు) తన పుట్టిన రోజు అందరూ గుర్తుకు పెట్టుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.

## గానకోకిల పురస్కారానికి సాతూరివెంకన్న ఎంపిక



ఎల్కతుర్తి జులై 10 జన సముద్రం న్యూస్హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన ఉద్యమ గాయకుడు ,ధూమ్ ధాం కళాకారుడుగా సాతూరి వెంకన్నకు ఉద్యమ గానకోకిల పురస్కారంకు ఎంపిక చేసినట్లు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమాలకు, పోరాటాలకు ఆయువు పట్టయిన ఉత్తర తెలంగాణ ప్రాంతంలో సహజ వనరులు, నిధులు, ఇసుక, క్వారీ, బొగ్గు, నీళ్లు సమృద్ధిగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ,సంపదను ఇతర ప్రాంతాలకు తరలించడం అన్యాయమని అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రాంత వనరుల పరిరక్షణ కొరకే తమ సంస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ఈనెల 12న కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఆవిర్భావ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులకు సన్మానం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గాయకుడిగా సాతురి వెంకన్న ఎంతో పేరు గడించాడని, అందుకే తనని ఈ పురస్కారానికి ఎంపిక చేశామని తెలిపారు.కాగా తనను పురస్కారానికి ఎంపిక చేసిన చంద్రశేఖర్ యాదవ్ కి, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ లకు సాతూరి వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

## డీఎస్సీ పరీక్షను తక్షణమే వాయిదా వేయాలి.

### బిఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ ఆవేదన



తుంగతుర్తి ప్రతినిధి జులై 10 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా డీఎస్సీ నీ వెంటనే వాయిదా వేయాలని బిఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. .. వరుస పోటీ పరీక్షల నేపథ్యం లో ప్రిపరేషన్ కు తగిన సమయం ఇవ్వకుండా నిర్వహించడం న్యాయం కాదనీ ఆయన అన్నారు వరుస పోటీ పరీక్షల వున్నందున వారు దేనికి ప్రిపేర్ కావాలో అర్థం కావట్లేదని దాంతో అభ్యర్థులు మానసిక వత్తిడికి గురవుతున్నారని ,అధికారం లోకి రాకముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని మెగా డీఎస్సీ వేస్తామని ఈ రోజు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరితో పంతాని పోకుండా అభ్యర్థుల కు న్యాయం చేయాలని ఆయన కోరారు



## తెలంగాణ స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ కి శుభాకాంక్షల వెల్లువ.

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్

బుధవారం రోజు హైదరాబాదులో తెలంగాణ స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన యవజన కాంగ్రె స్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి గారిని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపిన – టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ , సీతారామచంద్ర స్వామి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి

# స్కీం లను ప్రైవేటీకరణ చేయొద్దు - కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచాలి

### -సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ డిమాండ్




యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:–కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీంలను ప్రైవేటీకరణ చేయొద్దని,బడ్జెట్లో నిధులు పెంచి స్కీంలను మరింత బలోపేతం చేయాలని సిఐటియు మండల కన్వీరు గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున స్కీం వర్కర్ల దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా బీబీనగర్ తహసీల్దార్ ఆఫీసు ముందు నిరసన తెలిపి తహసీల్దార్ శ్రీధర్ కి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోబిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చి స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలమైందని అన్నారు.ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, మరోవైపు చాలీచాలని వేతనాలతో కేంద్రం,రాష్ట్రం ప్రవేశపెట్టిన స్కీంలలో పనిచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.మోయలేని పని భారంతో కునారిల్లు తున్నాం న్నారు.అనేక దశాబ్దాల నుండి దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లుగా పనిచేస్తూ ఆ సంక్షేమ పథకాలను గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ఉన్న అత్యంత పేదలకు సేవలు అందించడంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.అయినా కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను చట్టపరిధిలోకి తీసుకురావడానికి నిరాకరిస్తున్నదన్నారు.వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసి,పైగా స్కీంలను నిర్వీర్యం చేసే అనేక నిర్ణయాలను తీసుకువస్తున్నదన్నారు.స్కీంల పట్ల నిర్లక్ష్యం ఆపాలని,స్కీంల ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్కీంలకు సంబంధించిన అంగన్వాడి,ఆశా,మధ్యాహ్న భోజనం,ఉపాధి హామీ,ఎన్.హెచ్.ఎం లోని రెండో ఎఎన్ఎం లు,ఐకెపి వివోఏ లు,సర్వశిక్ష అభియాన్ తదితర 72 స్కీంల్లో దేశవ్యాప్తంగా పనిచేస్తున్నారన్నారు. ఇందులో ఒక కోటి మంది మన రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లు గత 45 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నారన్నారు.వీరిలో అత్యధికులు మహిళలు,బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువమంది ఉన్నారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్కీం వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు.వీరికి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా నేటికీ ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల నిర్వహించారన్నారు.ఈ పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45 వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని,కనీస వేతనం ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీంల ప్రైవేటీకరణ ఆపాలని తీర్మానం చేసిందన్నారు. ఈ నిర్ణయం జరిగి 10 సంవత్సరాలు దాటినా కేంద్ర ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. దీనివల్ల స్కీం వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ధనమ్మ,శోభారాణి,సునీత,జిపి వర్కర్స్ యూనియన్ పాశం బాలయ్య,పద్మ,తిరుమల,అరుణ రాజ్యలక్ష్మి, కనకదుర్గ ,రేణుక, విశాల, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు చేపట్టాలి..భ్రూణ హత్యలను అరికట్టాలి

### యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్.





జన సముద్రం న్యూస్ హుజురాబాద్: భ్రూణ హత్యలను ప్రోత్సహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల ను సీజ్ చేయాలని, వాటికి సహకరిస్తున్న డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యువజన కాంగ్రెస్ నాయకుడు టేకుల శ్రావణ్ జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ చందుకు ఫిర్యాదు చేశారు. హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాల్లో విచ్చలవిడిగా ఆసుపత్రులు వెలిసాయని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ ఒక్క హాస్పటల్ లేదని పేదప్రజల ఆరోగ్యాన్ని ఆసరాగా చేసుకుని వేలాది రూపాయలు దండుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు టేకుల శ్రావణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్, జమ్మికుంట కేంద్రాలుగా భ్రూణ హత్యలు పెరిగాయని జిల్లా వైద్య శాఖ అధికారులు వాటిని అరికట్టడంలో చూసిచూడనట్లుగా వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. హుజూరాబాద్, జమ్మికుంటలో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఏర్పాటు చేసుకున్న ల్యాబ్ లో అనేక తప్పుడు వ్యవహారాలు దాగి ఉన్నాయని అట్టి ల్యాబుల్లో పనిచేసే సిబ్బంది ద్వారానే చీకటి వ్యాపారాలు నడుస్తున్నాయని అనుభవం లేని ల్యాబ్ టెక్నీషియన్లు హాస్పటల్ యాజమానుల కనుసన్నల్లో పనిచేస్తూ పేద ప్రజల రక్తాన్ని డబ్బు రూపాల్లో తగేస్తున్నారని అన్నారు. గతంలో బ్రుణ హత్యలు నిర్వహించిన ఆసుపత్రులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లా అధికారులు మెడికల్ షాప్ ల దోపిడీని అరికట్టాలని, పేద ప్రజల ఆరోగ్యాన్ని ఆసరాగా చేసుకునే హాస్పటల్ల పై చర్యలు తీసుకోవాలని, వచ్చే వర్షాకాల సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సైతం నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జంగ అనిల్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, చల్లూరి విష్ణువర్ధన్, బీట్ల సాయి తేజ, కొండ్ర నాగరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.



## నార్కోటిక్స్, సైబర్ క్రైమ్, పిడిఎస్ బియ్యం అమ్మ కాల పై ఉక్కు పాదం

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

తుంగతుర్తి ప్రతినిధి జులై 10 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా మండలం కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో నార్కోటిక్స్ అమ్మకాలు సైబర్ క్రైమ్ మోసాలు పిడిఎస్ బియ్యం అమ్మకాలు జరిగినట్లయితే, కేసులు నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తుంగతుర్తి పోలీస్ స్టేషన్ సందర్శించి, నూతన నిర్మాణం చేపడుతున్న స్టేషన్ భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో సైబర్ క్రైమ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. నారోటిక్స్ అమ్మకాలు పూర్తి నిషేధం చేయబడిందని, ఎవరైనా అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, పోలీసులతో మమేకమై అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. ... సూర్యాపేట డిఎస్పి రవి, సిఐ శ్రీను నాయక్ ఎస్ఐ ఏడుకొండలు , ఇంటెలిజెన్స్ అధికారి రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## 15వ తేదీన హుస్నాబాద్ లో ఏఐవైఎఫ్ సభ

### -సమావేశం జయప్రదంకు ప్రతినిధుల వినతి

జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 10 :(కోహెడ ప్రసాదరావు)అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో జులై 15వ తేదీన జరిగే హుస్నాబాద్ లో జరిగే సర్వసభ్య సమావేశం జయప్రదం చేయాలని ఆ సంస్థ ప్రతినిధులు కోరారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల చెందిన ఏఐ వై ఎఫ్ కార్యకర్తలందరూ ఈ జనరల్ బాడీ సమావేశం లో పాల్గొనాలని వారు కోరారు. సమావేశాలను విజయవంతం చేయాలని ఈ మేరకు మంగళవారం కోహెడ మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ మాట్లాడుతూ వివరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ కోహెడ మండల కార్యదర్శి కందుకూరి అంతయ్య, నాయకులు రమేష్, వినయ్, సురేందర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట యు.పి.ఎస్ స్కూల్లో బుక్స్ పంపిణీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 10 పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ ఎంపీ యు.పి.ఎస్ స్కూల్ విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అవని స్వచ్ఛంద సంస్థ చైర్మన్ వెంకన్న మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ మండల పరిషత్ యు.పి.ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవని ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నోట్ బుక్స్ మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదివి వారి యొక్క జీవితంలో నెరవేర్చుకోవాలని అలాగే చదువు క్రమశిక్షణ లేకుంటే జీవితంలో ఎదగలేమని ఎలాంటి చెడు మార్గంలో పోకుండా మంచిదారిలో నడవాలని వారికి సూచించారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాళ్ళ సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో అవని ఫౌండేషన్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న మేనేజింగ్ డైరెక్టర్ గుండెబోయిన చిన్నాకమిటీ మెంబెర్స్ ఎస్.కె జాని, వడ్డేపల్లి వెంకన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## విద్యుత్ షాక్ తో పాడి గేదెలు మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో పబ్బాల రమేష్ అనే రైతుకు చెందిన రెండు పాడి గేదలు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడం జరిగింది.వాటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందన్నారు.నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.




## వాస్తు లో వాస్తవం ఎంత ?

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వాస్తు దోషం తొలగించుకున్నాకే ఆఫీసులో అడుగు పెట్టాలి అని నిన్న వచ్చిన కథనం లో భాగంగా పండితుదోషం తొలగించుకున్నాకే ఆఫీసులో అడుగు పెట్టాలిలు చెప్పడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు అనీ రాయడం జరిగింది. గతంలో ఈటల రాజేందర్ గారు ఉన్నప్పుడు కాంపౌండ్ వాల్ వాస్తు దోషం పేరుతో కూల్చినారు అని కూడా పేపర్లో వచ్చింది. ఇలాంటి నమ్మకాల వలన అప్పుడు ఉన్నవారు ఇప్పుడు కూడా వాస్తు పండితుల మాటలు నమ్మి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం బాధగా ఉంది అని వక్తలు పేర్కొన్నారు..క్యాంప్ ఆఫీస్ నిర్మాణం జరిగినప్పుడు కూడా వాస్తు ప్రకారం నిర్మాణం జరిగిందా లేదా అని కూడా ఆలోచన చేయాలి. అధికారులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఎలా ఆలోచన చేయాలి వాస్తు పండితులను ఒక్కొక్కసారి వేరు వేరుగా వాస్తు పండితులను పిలిచి చూడండి ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా చెబుతారు పుస్తకాలలో రాసినట్టు చెప్పగలరా కులాన్ని బట్టి నేలను బట్టి వాస్తు పాటించాలి అని ఉంటుంది ఆ విధంగా మనం నిర్మాణం చేసుకున్నామా ప్రతీ కుటుంబం తమ గృహాల్లో అందరూ ఉంటున్నారు మరి వాస్తు పుస్తకాలలో రాసిన విదంగా వుంటున్నారా? చదువుకున్నవారు ఒక్కొక్కరిని ఒక్కసారి పిల అడగండి ఒక్కొక్కరు చెబుతారు వాస్తు శాస్త్ర ప్రకారం రాసినట్టుగా చెప్పగలరా కులాన్ని బట్టి నేలను ఇప్పుడున్న అధికార నాయకులు మరొకసారి ఆలోచన చేసి వాస్తులో వాస్తవం ఉందా అని తెలుసుకోని ముందుకు నడవాలని కోరుతున్నము అని వారు అన్నారుఈ కార్యక్రమం లో రొంటాల బుచ్చయ్య హ్యూమనిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవ వికాస తెలంగాణ ,చౌడమల్ల నాగరాజు,సంధ్యల వెంకన్న , వేల్పుల మల్లేశం,మోలుగురి రమేష్




## ఘనంగా జాతీయ మత్స్యరైతుల దినోత్సవం

జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 10: ( కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరిపారు.జాతీయ చేపల పెంపకం మండలి (ఎన్ఎఫ్డీబీ), ఎస్ఎఫ్ఏసి సహకారంతోమత్స్య మంత్రిత్వశాఖ ప్రతి సంవత్సరం జూలై 10న జాతీయ మత్స్య (చేపల) రైతుల దినోత్సవాన్ని జరుపుకుంటోందని ప్రకృతి పర్యావరణ సంస్థ, మత్స్య రైతు సంఘాల ప్రతినిధి మొహమ్మద్ షాకిర్ అన్నారు.జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బెజ్జంకి ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ప్రకృతి పర్యావరణ సంస్థ నేతృత్వంలో కోహెడ మండలం లో పెద్దమ్మ గుడి ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేపల పెంపకం పై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే ప్రతి సంవత్సరం మత్స్యకారులకు చెరువుల్లో పెంచేందుకు చేప పిల్లలను పంపిణీ చేస్తున్న విషయాన్ని తెలియచేసి మత్స్యకారులు సద్వినియోగం చేసుకునేలా ముందుకు రావాలని ప్రతినిధులు కోరారు. మత్స్యకారుకుల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయటం జరుగుతుందని వారు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సంఘాల అధ్యక్షు, డైరెక్టర్లు, కుల పెద్ద మనుషులు తదితరులు హాజరయ్యారు.



## రైతు మృతితో కుటుంబ సభ్యులకు పొదుపు మొత్తం చెల్లింపు

జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 10 :(కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన ఇట్టి రెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు బుధవారం పొదుపు సంఘం ఆధ్వర్యంలో 70 వేల రూపాయల మొత్తాన్ని చెల్లించారు. రైతుల పొదుపు మొత్తాన్ని మృతి చెందిన రైతుకు సంబంధించిన మొత్తాన్ని ఆయన కుటుంబ సభ్యులకు చెల్లించడం జరుగుతుందని సంఘం సభ్యులు తెలిపారు.రైతు పొదుపు మొత్తం చెల్లింపు తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం సంఘ సభ్యుడు ఇట్టిరెడ్డి కృష్ణారెడ్డి కొన్ని రోజుల క్రితం మృతి చెందడం జరిగిందని, వారి కుటుంబానికి పొదుపు సంస్థ జి ఎస్ ఎఫ్ భీమా1 క్రింద 30 వేల రూపాయలు జి ఎస్ ఎఫ్ బీమా2 క్రింద మరో 30 వేల రూపాయలు అభయనిది భీమా క్రింద పదివేల రూపాయల తో కలిపి మొత్తం రూపాయలు 70000 రూపాయలు మంజూరి అయ్యాయి. తీగలకుంటపల్లి పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో కోహెడ సమితి అధ్యక్షులు పిల్లి ప్రభాకర్ గౌడ్, తీగలకుంటపల్లి అధ్యక్షులు మెతుకు లింగారెడ్డి మరియు ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు కలిసి కృష్ణారెడ్డిరెడ్డి కుటుంబానికి ఇట్టి డబ్బులను అందచేయడం జరిగిందని వారు వెల్లడించారు.



## మరికల్ బంగరంపల్లి గ్రామాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

జనసముద్రం న్యూస్ జులై10: చౌడాపూర్ మండలం మరికల్ బంగరంపల్లి గ్రామాలలో బుధవారం రోజున పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్, నరేందర్ ప్రసాద్, రవి, నర్సింలు, రాజు ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని కుటుంబానికి అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 10 విద్యార్థిని కుటుంబానికి అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్అనురాధ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందజేసిన సమ్మయ్య గౌడ్పదవులు లేకపోయినా పేదల కోసం పరితపించే వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూల భూలోక రెడ్డి,బాలాజీ రెడ్డికేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో బుధవారం జిలకర సునీత-సురేష్ ల కూతురు జిలకర అనురాధ ఇటీవల ఇంటర్ ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగింది విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి అనురాధ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి అదేవిధంగా మృతురాలి చెల్లెలు సంధ్య సౌమ్యలకు విద్యా సామాగ్రి ఇప్పిస్తానని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ 50 కేజీల బియ్యం,రూ,, 3000/-వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసాడి బాలాజీ రెడ్డి, మూల భూలోక రెడ్డిలు మాట్లాడుతూ మన గ్రామంలో ఏ కుటుంబాలైనా సరే ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే గ్రామానికి చేరుకొని ఆ యొక్క కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనమని అన్నారు. ఇలా మన గ్రామానికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.అదేవిధంగా మాజీ సర్పంచి నాగేల్లి జ్యోతి శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీను మాట్లాడుతూ మన గ్రామంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందుతున్న సేవలు అంతా ఇంతా కావని ప్రతి ఒక్కరూ తన వాళ్లే అనుకొని అన్నా ఫలానా కుటుంబానికి మీ సేవలు అవసరమని తెలిపిన వెంటనే వారి వద్దకు చేరుకొని వారి నుండి సహాయాన్ని పలు రకాలుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నందుకు మీకు ఎంతగానో కృతజ్ఞతలమని తెలిపారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మన గ్రామంలో నా పై చూపిస్తున్న ఆధార అభిమానాలకు సంతోషిస్తూ మీ గ్రామానికి నా సేవలు అందేలా మీరందరూ మీలో ఒక్కడిగా నన్ను కలుపుకొని మీ సహాయ సహకారాలు నా నుంచి అందించే ఈ సేవలకు ఎల్లవేళలా అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి ఉంటానని ఇప్పటికీ ఎప్పటికీ మీకు మీ గ్రామానికి నా సహాయ సహకారాలు అందజేస్తూనే ఉంటానని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సరదారులు సామల నరసయ్య,ఎర్రం శెట్టి అశోక్,గండి వీరేందర్, కొండేటి కళాధర్, కొత్తపల్లి చంద్రయ్య, మహంకాల,సారయ్య, మాజీ ఎంపిటిసి వనం రామ నరసయ్య, గుండెల కొమరయ్య, నాగరాజు,కొమరుమల్లు, మందుల మధు, దూడయ్య,సేతు వీరన్న తదితరులు పాల్గొన్నారు. అనురాధ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందజేసిన సమ్మయ్య గౌడ్పదవులు లేకపోయినా పేదల కోసం పరితపించే వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూల భూలోక రెడ్డి,బాలాజీ రెడ్డికేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో బుధవారం జిలకర సునీత-సురేష్ ల కూతురు జిలకర అనురాధ ఇటీవల ఇంటర్ ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగింది విషయం



తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి అనురాధ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి అదేవిధంగా మృతురాలి చెల్లెలు సంధ్య సౌమ్యలకు విద్యా సామాగ్రి ఇప్పిస్తానని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ 50 కేజీల బియ్యం,రూ,, 3000/-వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసాడి బాలాజీ రెడ్డి, మూల భూలోక రెడ్డిలు మాట్లాడుతూ మన గ్రామంలో ఏ కుటుంబాలైనా సరే ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే గ్రామానికి చేరుకొని ఆ యొక్క కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనమని అన్నారు. ఇలా మన గ్రామానికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. అదే విధంగా మాజీ సర్పంచి నాగేల్లి జ్యోతి శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీను మాట్లాడుతూ మన గ్రామంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందుతున్న సేవలు అంతా ఇంతా కావని ప్రతి ఒక్కరూ తన వాళ్లే అనుకొని అన్నా ఫలానా కుటుంబానికి మీ సేవలు అవసరమని తెలిపిన వెంటనే వారి వద్దకు చేరుకొని వారి నుండి సహాయాన్ని పలు రకాలుగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నందుకు మీకు ఎంతగానో కృతజ్ఞతలమని తెలిపారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మన గ్రామంలో నా పై చూపిస్తున్న ఆధార అభిమానాలకు సంతోషిస్తూ మీ గ్రామానికి నా సేవలు అందేలా మీరందరూ మీలో ఒక్కడిగా నన్ను కలుపుకొని మీ సహాయ సహకారాలు నా నుంచి అందించే ఈ సేవలకు ఎల్లవేళలా అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి ఉంటానని ఇప్పటికీ ఎప్పటికీ మీకు మీ గ్రామానికి నా సహాయ సహకారాలు అందజేస్తూనే ఉంటానని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సరదారులు సామల నరసయ్య,ఎర్రం శెట్టి అశోక్,గండి వీరేందర్, కొండేటి కళాధర్, కొత్తపల్లి చంద్రయ్య, మహంకాల,సారయ్య, మాజీ ఎంపిటిసి వనం రామ నరసయ్య, గుండెల కొమరయ్య, నాగరాజు,కొమరుమల్లు, మందుల మధు, దూడయ్య,సేతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## మస్టిన్ కులస్తుల భూమిపై దౌర్జన్యం తగదు..

## అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకోలు

చిగురుమామిడి(జన సముద్రం)కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో సర్వే నెంబర్ 455/30 మాస్టిన్ కులస్తులకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలిచ్చిందని మాస్టిన్ కులస్తులు దర్శనం రామదాసు,దర్శనం శంకర్,దర్శనం రాజమౌళి లు తెలిపారు.ఈ సందర్భంగా మస్టిన్ కులస్తులు మాట్లాడుతూ అట్టి భూమి ఇందిరా గాంధీ హయాంలో భూ పంపిణిలో భాగంగా తమకు అందజేసినట్లు మస్టిన్ కులస్తులు తెలిపారు.మాస్టిన్ కులస్తులు నాటి నుండి నేటి వరకు ఈ భూమిలో కస్తులో ఉంటూ పంటలు పండించుకుంటున్నామని వివరించారు.కుర్మా సామాజిక వర్గానికి చెందిన కొందరూ వక్తులు సర్వే నెంబర్ 455/30లో మాకు భూమి ఉన్నదని,తప్పుడు ప్రచారామ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కుర్మ సంగం పేరు చెప్పుకుంటూ కొందరు వక్తులు ములుపల కొమురయ్య, శకుంట ఐలయ్య అనే వక్తులు 10ఎకరాలు భూమి ఉన్నదని తప్పుడు ప్రచారం చేస్తూ ఏస్సీ ఉపకులలాకి చెందిన మాస్టిన్ కులస్తుల మీద దౌరజ్ఞానానికి దిగుతున్నారని రెవిన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని మస్టిన్ కులస్తులు వారికిచ్చిన పట్టా భూములు పాస్ బుక్ లను చూపిస్తూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దర్శనం రాందాసు ,దర్శనం శంకర్, దర్శనం సంపత్,రాజమౌలి ,పెద్ద నర్షయ్య,నంపెల్లి, రాజయ్య తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



జనసముద్రంన్యూస్, జులై 10, పల్నాడు జిల్లా, మాచర్ల.గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ నగర్ కాలనీ సమీపంలో



బుధవారం తెల్లవారుజామున 4 గం.ల సమయంలో జరిగింది. తలభాగం పూర్తి గా ఛిద్రమైంది. అతని ఒక చేతి మీద "మ్యాన్" అనీ , మరొక చేతిపై గొపమ్మ అని పచ్చబొట్టు వేసి ఉంది. ఈ ఆనవాళ్ల ద్వారా మృతుడు మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన దొంతగాని శ్రీనివాసరావు గౌడ్ గా పోలీసులు గుర్తించారు. ఇతని వయస్సు 45సం.లు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి లోని మార్చురీ కి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## సచివాలయం పున:ప్రారంభం చేసిన ముక్కాసాయి వికాస్ రెడ్డి

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూలై 10ఆంధ్రప్రదేశ్ రైల్వే కోడూరు మండలం ఊర్లగడ్డ పోడు పంచాయతీ, రాచపల్లి గ్రామ సచివాలయాన్ని రిబ్బన్ కట్ చేసి పున: ప్రారంభం చేసిన రైల్వే కోడూర్ టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అనంతరం సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంగా నడిపిస్తున్నాం , అందరి సమస్యలు తీరుస్తాం,. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు మరియు సర్పంచ్ గోపి, నూల శ్రీను, చెంగయ్య, నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పల్నాడు జిల్లాలో పులి సంచారం

జనసముద్రంన్యూస్, జులై 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

మండలంలోని దావుపల్లి అటవీ ప్రాంతంలో పులి సంచారం వెలుగుచూసింది. బొటుకులపాయ బేస్ క్యాంపు వద్ద పులి తిరుగుతున్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. అటవీ ప్రాంతంలో నీరులేక జంతువులు సాసర్పిట్ల వద్దకు వస్తున్నాయని విజయపురిసౌత్ రేంజర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. అయితే 4 రోజుల కిందట ఈ పులి సంచరించినట్లు తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతం కావడంతో పులుల సంచారం ఇక్కడ ఉంటుందని వివరించారు.



## అభివృద్ధి ప్రదాత... నారా చంద్రబాబు నాయుడు

జనసముద్రంన్యూస్, మచిలీపట్నం రాష్ట్రానికి దాదాపు 70,000 వేల కోట్ల అతి భారీ పెట్టుబడి... భారత్ పెట్రోలియం కార్పొరేషన్ చైర్మన్ ఎమ్.కృష్ణ కుమార్ కి ప్రతిపాదనలు సిద్దం చేసి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆమోదం కోసం నేడు మర్యాద పూర్వకంగా కలిశారు.. ఆయిల్ రిఫైనరీ పెట్టడానికి 5000 ఎకరాల భూమి అవసరం అవుతుంది అని అన్నారు. గతంలో కరువు సీమలో కియా కార్లు కంపెనీ తెచ్చి వేలాది మందికి ఉద్యోగ కల్పన చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . కోస్తా కారిడార్ కి బీపీసీల్ రూపం లో మరో పెద్ద సంస్థ తో ముందుకు సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు రాక తో అభివృద్ధి కి బీజం పడింది అంటూ ప్రశంసలు జల్లు కురిపించారు.



## ఘనంగా జరిగిన రెవ ఫాదర్ ఈ జీవరత్నం జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జులై.10.మండలం లోని రాళ్లకుంట విచారణ గురువులు ఏలూరు మేత్రాసన యూత్ డైరెక్టర్ రెవ ఫాదర్ ఈ జీవరత్నం జన్మదిన వేడుకలను విచారణ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఫాదర్ జీవరత్నం మాట్లాడుతూ నేను నూతనం గా విచారణ బాధ్యతలు చేపట్టి జూలై 3 వ తారీకు కి ఒక నెల పూర్తిచేసుకొన్నాను అని,ఇప్పటికి వరకు విచారణ లో ఉన్నా 6 గ్రామలను స్వయంగా సందర్శించియున్న అని ప్రజలతో మమేకమై ఆధ్యాత్మికం గా ప్రజలను నడిపించే బాధ్యతను దేవుడు నాకు ఏలూరు మేత్రాసన కాపరి విశాఖపట్నం అగ్రమేత్రాసన అపోస్తులిక పాల నాధి కారి మహా ఘనత వహించిన బిషప్ పొలిమేర జయరావు తండ్రి నాకు విచారణ ను అప్పగించి నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని సంతోషం గా తెలియజేసారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలలో పాలుపంచుకున్న సెంట్ జేవియర్ సిస్టర్స్ కు విచారణలోని ఉపదేశులకు విశ్వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# టిడిపి గవర్నమెంట్ లో.... వైసిపి "భూ" దందా

**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ...! లంచం ఎంత ముట్టిందో...?**

**వంక పరంబోకే భూమిని కబ్జా చేసిన వైఎస్ఆర్సిపి నాయకుడు సమతా నగర్ బాబు...**

**వెంటనే రెవెన్యూ యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.... భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 10 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గము నందు రైల్వే కోడూరు పట్టణంలోభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య సమతా నగర్ ప్రజలతో కలిసి వంక పరంబోకు భూమిని పరిశీలన చేసి మండల తహసీల్దార్ తో చర్చించడం జరిగినదిఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూరైల్వే కోడూరు మండలంబుడుగుంట పల్లి పంచాయతీరెవెన్యూ సర్వేనెంబర్ 946 లో 4 ఎకరాలు వంక పరం భూమిని గతంలో 20 సంవత్సరాలప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం సీనియర్ నాయకుడు కామ్రేడ్ సి కె మూర్తి ఆధ్వర్యంలో రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకుపోయి సదరు భూమి సమతా నగర్ పక్కనే ఉన్న బుడుగుంటుపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 1946లో4 ఎకరాలు వంక పరంబోకి భూమిని 22 మంది గ్రామస్తులకు పశువుల మేత . గడ్డి పెంపదలకు ఒక్కరికి 20 సెంట్లు ప్రకారం రెవెన్యూ యంత్రాంగం భూమిలోకి వచ్చి పరిశీలన చేసి పొలం అందరికీ హద్దులు చూపించడం జరిగినది అప్పట్లో 22 మంది గ్రామ ప్రజలు గడ్డి మొక్క వేసుకొని పశువులను సాక్కుంటూ జీవనం గడిపేవారు కొద్ది రోజుల తర్వాత సంతా నగర్ కు చెందిన బాబు వైఎస్ఆర్సిపి పార్టీని అడ్డుపెట్టుకొని దొంగ పట్టాలు సృష్టించి పేద ప్రజలకు లేకుండా మోసం చేసి మొత్తం 4 ఎకరాలు భూమిని వారం రోజుల క్రితం రాత్రికి రాత్రి భూమి చుట్టూ ముళ్ళ తంతి తీసి గేటు పెట్టి భూమిలో మామిడి చెట్లు నాటారు రెవెన్యూ యంత్రాంగానికి గ్రామస్తులు వినతిపత్రం ఇచ్చి తెలిపిన కూడా పట్టించుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరించడం అనేది సిగ్గుచేటని అన్నారు. ఈరోజు మధ్యాహ్నం మండల తాసిల్దార్ గారిని విచారించగా వెంటనే బాబు పైన చట్టపరమైన చర్యలు తీసుకొని ముళ్ల తంతి తొలగించి ఆ భూమిని గ్రామంలో గతంలో కేటాయించిన 22 మందికి పశువుల మేతకు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు అలా పేదలకు న్యాయం జరగని పక్షంలో









బుధవారం17.07.2024 తేదీ ఉదయం 10 గంటలకు రైల్వే కోడూరు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపడతామని రెవెన్యూ యంత్రాంగాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు అంజలి. విజయ. కంచన్న. భాగ్యమ్మ. కుమార్. గంగమ్మ. ధనము విజయము బాధ్యతలు 22న పాల్గొన్నారు

## అతిసార పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.డాక్టర్ బి. సాయి లిఖిత

జన సముద్రం న్యూస్ ఏలూరు. జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 10అతిసారా మరియు నీళ్ల విరోచనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు, వృద్ధులు వారి ఆహారపు అలవాట్లు పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని తాపీ మేస్త్రి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి. సాయి లిఖిత సూచించారు "స్టాప్ డయేరియా "కార్యక్రమంలో భాగంగా టైటస్ నగర్ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ వర్షాకాలంలో అధిక వర్షాల వలన నీటి కలిషితం జరిగి నీళ్ల విరోచనాలు, అతిసారా,కామెర్లు టైఫాయిడ్ మొదలగు జ్వరాలు ప్రభలే అవకాశము వుందికాబట్టి ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు చేతులు కాళ్లు పరిశుభ్రపరచుకోవాలని ఎవరైనా వాంతులు విరోచనాలు బాధపడితే సమీప ఆరోగ్య కేంద్రాన్ని, ఆరోగ్య కార్యకర్తను, ఆశా కార్యకర్తను సంప్రదించాలని అలాగే ఓఆర్ఎస్ ద్రావణం తీసుకున్నట్లయితే అతిసార వ్యాధిని కొంతవరకు తగ్గించుకోవచ్చని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆహార నియమాలు పాటించలని సూచించారు స్థానిక టిడిపి నాయకురాలు బెజ్జం అచ్చాయమ్మ మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల ఈగలు దోమలు పెరిగి దోమల ద్వారా డెంగు మలేరియా వంటి వ్యాధులు వృద్ధుచెందే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు అసిస్టెంట్



మలేరియా అధికారి జే గోవిందరావు మాట్లాడుతూ డెంగ్యూ దోమ మలేరియా దోమ మంచి నీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతాయి కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి ఫ్రైడే డ్రై డే ఆచరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కే నిర్మల మలేరియా హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు సిహెచ్ రమేష్ బాబు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం గంగవరం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఏదైతే ఉందో కరాటం రాంబాబు సొంత నిధులతో హామీ నెరవేర్చుకున్నారుఇచ్చి నా మాటకు కట్టుబడి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానానీ – సుమారు 43సంవత్సరాల నుండి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఉన్న కలను ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు చిర్రి బాలరాజు ఇచ్చి మాటను, పోలవరం ఎమ్మెల్యే ఐనా వెంటనే మొదటి సారిగా కొయ్యలగూడెం మండలం –గంగవరం గ్రామం కు వచ్చి బడుగు – బలహీన వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు. మొదటి సారి ఎమ్మెల్యే ఐ తమ గ్రామం కు విచేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి గ్రామ పెద్దలు, కూటమి నాయకులు ఘన స్వాగతం కలికారు .ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కార్యదర్శి గడ్డమనుగు రవి కొయ్యలగూడెం జనసేన ప్రెసిడెంట్ తోట. రవి . జడ్పీటీసీ శ్రీ లత , బల్లె కుటుంబ సభ్యులు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొయ్యల గూడెం ప్రజానీకానికి జనసేన నాయ



కులకు బిజెపి టిడిపి నాయకులకు రుణపడి ఉంటానని ఆయన అన్నారు మరిన్ని సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధి చేసుకునే దిశగా అందరం కలిసికట్టుగా పని చేద్దామని ఆయన అన్నారు

## కేంద్రంలో కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా చిట్వేలిలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

చిట్వేలి జూలై10 జన సముద్రం సిఐటియు కేంద్ర కమిటీ, కార్మిక డిమాండ్స్ డే పిలుపు మేరకు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగాను, కార్మికుల ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని, బుధవారం ఉదయం అన్నమయ్య జిల్లా చిట్వేలి లో తాసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్రంలో బిజెపి, ప్రభుత్వానికి ఉద్యోగులు కార్మికులు, ఎన్నికల్లోసొంత మెజార్టీ తగ్గించిన, ఇతర ఇతరులపై ఆధారపడిన, కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు, మాత్రం అమలు చేస్తున్నారని, దీనికి నిరసనగానే దేశవ్యాప్తంగా ఆందోళనలో జరుగుతున్నాయి. పోరాడి సాధించుకున్న,44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా, పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చారు అన్నారు. లేబర్ కోడులు రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని, అంగన్వాడి, ఆశ, ఆనిమేటర్స్, మధ్యాహ్నం భోజన పథకం, ఉపాధి హామీ, సమగ్ర శిక్ష, 108.104, పకృతి వ్యవసాయ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఔట్సోర్సెస్ ,కాంట్రాక్ట్, పార్ట్ టైం, గెస్ట్, ఉద్యోగులు కార్మికుల కు , ఉద్యోగ భద్రత కల్పించాలని,సమాన పనికి సమాన వేతనం, అమలు చేయాలని, రెగ్యులర్ చేయాలని కోరారు. ఆటో, హమాలి భవన నిర్మాణం, తోపుడు, గార్మెంట్, అసంఘటిత, కార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగించాలన్నారు, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు ఉరితాడుగా మారిన, న్యాయ సంహితత చట్టాన్ని రద్దు చేయాలి. నూతన పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలి, పాత పెన్షన్ స్కీం అమలు చేయాలి. అవుట్సోర్స్ ట్రైనింగ్



ఏపీ ఎం డిసీ కార్మికులను, రెగ్యులర్ చేయాలి. అత్యవసర సర్వీసులైన విద్యుత్ కార్మికులకు డైరెక్ట్ పేమెంట్ ఇచ్చి, రెగ్యులర్ చేయాలి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి , విభజన చట్టం ప్రకారం కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలి. రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు. తదితర డిమాండ్ల పైన, ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్ర మంలో, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్ళు యదు నూరి సుజాత, పగడాల సుధామణి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి. నాగరత్న. సులోచన, సుబ్బరత్న, శ్యామల, రాధా, సుజన, లక్ష్మీకుమారి, మాధవి, వీఆర్ఏ సుధాకర్ శివయ్య, నందు తదితరులు పాల్గొన్నారు

## మినీ మినరల్ వాటర్ సదుపాయం కల్పించండి

**విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకోలు .**

పుల్లంపేట జన సముద్రం న్యూస్ జులై 10ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల నందు మినరల్ వాటర్ సదుపాయం కల్పించండి విద్యార్థుల ఆరోగ్యానికి బాసటగా నిలవండి రైల్వే కోడూరు నియోజకవర్గం జాతీయ ప్రధాన రహదారి పుల్లంపేట – మధ్యన ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఒక్కరొక్కరు చొప్పున పాఠశాలను వదిలి టీసీలతో వెళుతున్న వైనం విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తెలుస్తున్నది ప్రభుత్వం ద్వారా గాని లేదా స్వచ్ఛంద సంస్థల ద్వారా గాని లేదా దాతల ద్వారా గాని శుద్ధినీటిని విద్యార్థులకు అందించే వెసులుబాటు కల్పిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు అలా జరగని పక్షంలో విద్యార్థులు పాఠశాల నుండి చాలామంది టీసీలతో వెళ్లే బదిలీ సర్టిఫికెట్లతో వేరే పాఠశాలలో చేరుటకు సిద్ధంగా ఉన్నట్లు పలువురు తల్లిదండ్రులు పాఠశాల సమీపంలోని జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన ప్రత్యేకంగా పత్రికారంగానికి



తెలిపారు సంబంధిత అధికారులు శుద్ధి చేయబడిన మంచినీటిని విద్యార్థులకు అందించే ఏర్పాటు చేస్తారు లేదా ప్రభుత్వం ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తారు లేదా సేవా ట్రస్టుల ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తారు లేదా నియోజకవర్గంలో ఏపీఎండిసి సంస్థ ద్వారా శుద్ధి చేయబడిన మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు విద్యార్థుల తల్లిదండ్రులు వేసి చూస్తున్నారు.



## డయేరియా మరియు డెంగ్యూ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

జన సముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి) దొనకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో డయేరియా మరియు డెంగ్యూ విష జ్వరాలపై అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరాజ్య లక్ష్మి హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి దేవి. ఎం ఎల్ హెచ్ పి దేవి. గంగదేవిపల్లి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



**ఎస్ ఆర్ కే టి వద్ద డంపు యార్డుని వెంటనే తొలగించాలి**

**దుర్గం దాన్ని అరికట్టాలి మరియు డెంగు మలేరియా జర జ్వరాల నుండి**

**పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి**


**కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి**

**మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి**

**డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఎమ్మెల్యే గారు చొరవరోచూపాలి**

**భారత కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి**

జనసముద్రంన్యూస్, జూలై 10, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.బుధవారం నర్సరావుపేట పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కే టి వద్ద డంపు యార్డుని తొలగించాలని, దుర్గధంలో నుండి ప్రజలను కాపాడాలని డెంగ్యూ, మలేరియా జ్వరాలు నుండి ప్రజలకు వ్యాపించకుండా చూడాలని తక్షణమే మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు చొరవ తీసుకొని డంపు యార్డును అక్కడనుండి మరియు చెత్త చెదారాన్ని తక్షణమే తొలిగించాలని, పొగ వల్ల యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయని, కర్నూలు నుండి రాజధాని కొచ్చే ప్రజలకు నరసరావుపేట పట్నం దుర్గంధంతో స్వాగతం పలుకుతుందని తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల పక్షాన సిపిఐ గా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం. లేని పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. గతంలో అనేకసార్లు పలుమార్లు అర్జీలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఎస్.కె చిన్న జాను సైదా, సిహెచ్ నాగేశ్వరావు, అంజిరెడ్డి, సురేష్, యాకోబు, పౌలు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## పిన్నెల్లి బెయిల్ పిటిషన్ల పై విచారణ 18కి వాయిదా

జనసముద్రంన్యూస్, జులై 10, పల్నాడు జిల్లా , మాచర్ల.మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పిటిషన్ల పై విచారణ ఈ నెల 18వ తేదీకి వాయిదా పడింది. 2 కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఇవాళ గుంటూరు అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో పిన్నెల్లి తరఫు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేయగా కోర్టు నిరాకరించింది. పిన్నెల్లికి బెయిల్ ఇవ్వొద్దని ప్రభుత్వ తరఫున ఎస్ పీపి అశ్విని కుమార్ వాదనలు వినిపించారు. దీంతో కేసు విచారణను కోర్టు 18వ తేదీకి వాయిదా వేస్తునట్లు తీర్పు ఇచ్చింది.



## భువనగిరి కలెక్టరేట్ వద్ద బిజెపి రైతు సత్యాగ్రహ దీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా జులై. 10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి కలెక్టరేట్ వద్ద బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతు డిక్లరేషన్ చేస్తామని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కి రైతులు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్డాస్ రాజు కాలభైరవ మరియు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి - అంగన్వాడి వర్కర్స్ యూనియన్. పాచిపెంట మండలం.



జనసముద్రం న్యూస్.

పాచిపెంట మండలం. తేదీ : 10 జూలై 2024. కోర్కెలు దినం సందర్భంగా జూలై 10న శ్రామిక మహిళలు స్కీమ్ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో పాచి పెంట మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స గాంధీ బొమ్మ నుండి శ్రామిక మహిళ నాయకురాలు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పాచిపెంట ప్రాజెక్టు కార్యదర్శి కే. పార్వతీదేవి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు,చింత పోలిరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అంగన్వాడీ, ఆశ,మధ్యాహ్నం భోజన పథకం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష, వెలుగు, మెప్మ, ఉపాధి హామీ, ఆయుష్ కేంద్రీయ వ్యవసాయం 108, 104 తదితర పథకాల కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి కనీస వేతనం మరియు పెన్షన్ లాంటి సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని కనీస వేతనాలు చెల్లించే చర్యలు చేపట్టాలని కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్,కంటింజెంట్,పార్ట్ టైం,గెస్ట్ తదితర కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్టర్లను తొలగించిన కార్మికులను కార్మికులను పనిలో పెట్టి గుర్తించాలని వారు కనీస వేతనం చెల్లించాలని అన్నారు. అందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని రెగ్యులర్ చేయాలని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడపాలని విశాఖ స్టీల్ ప్లాంట్ లక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు ఆర్టీసీ కాంప్లెక్స్ గాంధీ బొమ్మ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ గారికి సమస్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నాయకులు పి. రమేష్, ఏ శ్రీనివాసరావు. అమాలి కార్మిక సంఘం నాయకులు నారాయణరావు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు సిహెచ్ రామకోలా, పంచాయతి రమణమ్మ,జి. కుమారి,కేక రాములమ్మ,బుర్ర లక్ష్మి. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టార్ లీడర్స్ తెరీజమ్మ, రమాదేవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచకొండ సిపిగా బాధ్యతలు స్వీకరించిన సుదీర్ ఐపిఎస్



జనసముద్రం న్యూస్. 10 జూలై :

రాచకొండ పోలీస్ కమిషనర్ గా సుధీర్ బాబు ఐపిఎస్ నియమితులయ్యారు. ఈరోజు నేరేడ్మెట్ లోని రాచకొండ సిపి కార్యాలయంలో సుధీర్ బాబు ఐపిఎస్ రాచకొండ సిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## పరిశ్రమలను ఆకస్మికంగా సందర్శించిన ఎంపి చామల



యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,జూలై. 10,

భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం అంతమ్మ గూడెం పరిధిలో గల ఫార్మ కంపెనీలను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.

కాలుష్య కారక మైన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తనిఖీలు నిర్వహించారు.

## కందుల వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



దామరచర్ల మండలం.జులై 10.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఏఎంసి వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి వారి బావ అయిన కందుల వెంకట్ రెడ్డి వయస్సు 75 సంవత్సరాలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ స్వర్గస్తులయినారు.నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు,తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి దామరచర్లలోని వారి స్వగృహమునకు వెళ్ళి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.వారి వెంట డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి,ఏఎంసి మాజీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్,మాజీ జెడ్పిటిసి అంగోతు లలిత హాతీరాం నాయక్,ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్లు యడవెల్లి శ్రీనివాస రెడ్డి,లావూరి మెగ్యా నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ లు బాల లక్ష్మీ సత్యనారాయణ,సోము సైది రెడ్డి,లావూరి శ్రీను నాయక్,వింజం శ్రీధర్,రమావత్ వినోద్,పునాటి లక్ష్మీనారాయణ,ధీరావత్ పాచ్చునాయక్,అనిల్,నాగుల్ మీరా,హానిమి రెడ్డి,లింగా రెడ్డి,ప్రకాష్ నాయక్,రాంరెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన నివాస్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై. 10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:–

తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన మల్ రెడ్డి రాంరెడ్డిని అయన కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకులు రామసాని నివాస్ రెడ్డి.

## మద్యపానం నిషేధం గ్రామంలో మద్యం దుకాణం

జన సముద్రం న్యూస్,జులై 10 మెదక్

చిన్న శంకరంపేట మండలంలోని మడూరు గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులో రైతు వేదిక బిల్డింగ్ పక్కన మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశారని, నెలలో రెండుసార్లు రైతు వేదిక బిల్డింగ్ లో వ్యవసాయ అధికారులు నిర్వహించిన మీటింగ్లకు మహిళలు సైతం వస్తారని, పక్కనే రెండు దేవాలయాలు కూడా ఉన్నాయని వారు తెలిపారు. నిత్యం దేవాలయాలకు మహిళలు వెళ్లి వస్తుంటారనిమద్యం దుకాణం ఉండడంతో దేవాలయాలకు ఎలా వెళ్లాలని మహిళలు అధికారులని ప్రశ్నిస్తున్నారు. మడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంగాయపల్లి నుండి విద్యార్థులు నిత్యం నడుచుకుంటూ పాఠశాలకు వస్తుంటారని,మద్యం దుకాణం ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. మద్యం నిషేధించిన గ్రామంలో అధికారులు ఎలాంటి విచారణ చేపట్టకుండా మద్యం దుకాణాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మద్యం దుకాణం అనుమతిని వెంటనే రద్దు చేయాలని జిల్లా పాలనాధికారి కి బుధవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

మద్యం దుకాణా న్ని ప్రారంభిస్తే పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## అధికారులు కష్టంతో కాకుండా ఇష్టపడి పని చేయాలి – ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- ♦రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం.
- ♦వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనిచేయాలని ఆదేశం.





జనసముద్రం న్యూస్ ,పినపాక, జూలై 10. మండల స్థాయి అధికారులు నిత్యం గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని, అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పినపాక మండలంలోని పినపాక, సీతంపేట, బోటిగూడెం గ్రామ పంచాయతీలలో సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించిప్రజాసమస్యల అడిగి తెలుసుకున్నారు. మారేడు గూడెం గ్రామ ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాలచెరువు, వసంతరావు కుంట వరద నీరు గ్రామంలోకి రావడంతో తమ ఇళ్ళు ముంపుకు గురి అవుతున్నాయని తెలపడంతో కాలువ కట్టనిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలకు సీసీ రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సుమారు 80లక్షల రూపాయలతో నిర్మించిన నూతన బ్రిడ్జి, 20లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం పినపాక మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా 1కోటి 60లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలు కోసం ఇంకా ఎంత నిధులు కావాలో పూర్తి వివరాలతో లిస్ట్ అందించాలని కోరారు. నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్ వార్డ్ లను పరిశీలించి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది

24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రజలకు కష్టంతో కాకుండా ఇష్టంతో వైద్యం చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం పక్కనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో నిర్మించిన తరగతి గదులు కుంగిపోయి ఫ్లోరింగ్ రాళ్ళు పగిలిపోవడంతో వెంటనే సంబంధిత శాఖ అధికారులను వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ చక్కగా చదువుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలకు పహారీగోడ, బ్రిడ్జి నిర్మాణం చేయించాలని ఉపాధ్యాయులు కోరగా ఎంతమేరకు నిధులు అవసరం అవుతాయో వివరాలు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చిమొక్కలు, చెత్త మొత్తం తొలగించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి పాఠశాలలు, ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని, నిర్మాణం లో నాణ్యత లోపం వలనతొందరగాశిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. అనంతరంసీతంపేట,బోటిగూడెంగ్రామపంచాయతీ లలో సుమారు 1కోటి రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు, కల్వర్టులను ప్రారంభించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు త్రాగునీటి సమస్య ఉన్నదని తెలపడంతో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తోట సూర్యనారాయణ, ఎంపిడిఓ రాఘవరపు రామకృష్ణ, ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, విద్యుత్ ఏఈ కావ్య, పీఆర్ ఏఈ రొనాల్డ్, ఆర్ఐ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, వైస్ ఎంపిపి కింది సుబ్బారెడ్డి, నాయకులు కొర్సా ఆనంద్, ఉడుముల రవీందర్ రెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, పరిమి వెంకటేశ్వర్లు, నవ్వాతి శ్రీను, ఆరె శంకర్, బండారు సాంబయ్య, అచ్చా నవీన్, తోలెం కళ్యాణి, గొగ్గల నాగేశ్వరరావు,కొండేరు పుల్లయ్య, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లాలో రోడ్ల నిర్మాణం, భూసేకరణ గురించి సంబధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూలై 10

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే నెంబర్ (163) నిర్మాణం కోసం సంబంధిత భూసేకరణ నిమిత్తం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భూములు కోల్పోతున్న వారితో కలిసి మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని అందించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వారితో మాట్లాడి పరిష్కరించి రోడ్ల నిర్మాణం కు ముందుకు వెళ్లాలని, అటవీశాఖ సంబంధిత కేంద్రరాష్ట్రప్రభుత్వాలఅధికారులతో సమన్వయంతో కలిసి పనులు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు,

జిల్లాలో నేషనల్ హైవే (163G) గ్రీన్ ఫీల్డ్ హైవే, ఎన్ హెచ్ 365A, 930P, కు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా సంబంధిత అధికారులు స్థలం అందించే రైతులతో మాట్లాడి హైవే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి తెలిపారు,





ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా ఫారెస్ట్ అధికారి బి.విశాల్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు,

## వైటీపీస్ ఓఎం ఉద్యోగులకు అండగా1104 యూనియన్ ఉంటుంది

- ☛16 మందితో నూతన కమిటీ ఏర్పాటు...
- ☛కార్మిక సంక్షేమానికి తోడ్పడాలి...
- ☛రాష్ట్ర అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు..





దామరచర్ల మండలం.జులై 10.
(జనసముద్రం న్యూస్):

ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ ఉత్పత్తి కై నిరంతరం శ్రమిస్తున్న శ్రామికుల కోసం ఉద్యోగస్తుల పరిరక్షణ కోసం 1104 యూనియన్ అండదండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని రాష్ట్ర అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.బుధవారం దామరచర్ల మండల పరిధిలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 1104 యూనియన్ జెన్కో అధ్యక్షులు కంటే రాజేందర్ అధ్యక్షతన ప్రాంతీయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జెన్కో విద్యుత్ ఉత్పత్తిలో సింహభాగం భవిష్యత్తులో వైటీపీస్ పవర్ ప్లాంట్ దేనని ప్రపంచం గర్వించదగ్గ పవర్ ప్లాంట్ గా రూపుదిద్దుకోబోతున్న వైటీపీస్ అన్ని అడ్డంకులను అధిగమించి అనుకున్న సమయానికి పూర్తి కావాలని 1104 యూనియన్ ఆకాంక్షిస్తుందని అన్నారు.ఇదే క్రమంలో కేటీపీస్ పాత ప్లాంట్ మూసివేత కారణంగా పాల్వంచ నుండి వైటిపిఎస్ బదిలీ అయ్యి అనేక ఇబ్బందులతో దామరచర్లలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అందరూ అభినందనీయులేనని కార్మిక సంక్షేమం దృష్ట్యా యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించి కనీస సౌకర్యాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఈ సమస్యల పరిష్కారం కార్మికుల రక్షణ జరగాలంటే 1104 యూనియన్ బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఆ దిశగా నాయకులు సభ్యులు క్రమశిక్షణతో యూనియన్ బలోపేతం కొరకు కృషి చేయాలని అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు సూచించారు.ఇట్టి సమావేశంలో మొట్టమొదటిసారి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పెదపాక సత్యం,వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొండేటి జయరాజు,రీజనల్ కార్యదర్శిగావి.వి.రవికుమార్,అడిషనల్ సెక్రటరీగా కె .రమేష్,కోశాధికారిగా కుశలవ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్స్,అసిస్టెంట్సెక్రటరీస్,ఆర్గనైజర్,సెక్రెటరీ లు మొత్తం 16 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన కమిటీని చీఫ్ ఇంజనీర్స్ జాటోత్ సమ్మయ్య కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేసి యూనియన్ నాయకత్వానికి సహకరించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్,జెన్కో సెక్రటరీ కే.కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గా అశోక్,అడిషనల్ సెక్రెటరీ యాసయ్య,పోచంపాడు రీజినల్ ట్రెజరర్ హుస్సేన్ ఖాన్,స్థానిక నాయకులు,యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# మునగాల మండల కేంద్రంలోని వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ

## మండల తాసిల్దారు మరియు మండల అభివృద్ధి అధికారి

జనసముద్రం ప్రతినిధి మునగాల జులై 10: సూర్యాపేటజిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు మునగాల మండల కేంద్రంలోని వివిధ విభాగాలుగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలను మరియు ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మునగాల మండల తహసిల్దార్ శ్రీ వలిగొండ ఆంజనేయులు మరియు మండల అభివృద్ధి అధికారి శ్రీ రమేష్ దీన్ దయాల్ ఈ సందర్భంగా పారిశుద్ధ్యము మధ్యాహ్న భోజనము హాస్టల్ పిల్లలకు ఏర్పాటు చేస్తున్నటువంటి భోజన వసతి సౌకర్యాల గురించి తెలుసుకొని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని మరియు మునగాల ఆదర్శ పాఠశాల ఆవరణలో నిర్వహి స్తున్నటువంటి బాలికల వసతి గృహాన్ని కలియ తిరిగి పారిశుద్ధ్యము మరియు మురుగునీటి నివారణ గురించి పలు సూచనలు సలహాలు ఇస్తూ





ప్రతివారం ఏదో ఒక రోజు ఆకస్మిక తనిఖీ చేస్తామని ఇప్పుడు చేసిన సూచనలు అన్నింటిని అధిగమించి విద్యార్థిని విద్యార్థులకు మంచి రుచికరమైన పరిశుభ్రతతో కూడినటువంటి ఆహార పదార్థాలనుఅందించాలని మురుగునీరు నిర్వహణ, మంచినీటి సరఫరా వర్షాకాలం మరియు దోమలు విజృంభించడంతో పలు రకాల అంటు వ్యాధులు శోకకుండా ముందస్తు జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల మరియు కళాశాలల ప్రిన్సిపల్ శ్రీమతి సాయి ఈశ్వరి KGBV S.O శ్రీమతి సునీత రాణి మునగాల మండల PRTU అధ్యక్షులు శ్రీ కాసాని నాగేశ్వరావు గర్ల్స్ హాస్టల్ మరియు షెడ్యూల్ కులాల హాస్టల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని

## గాయత్రి నగర్ లో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి జులై 10 స్థానికకార్పొరేటర్సబిహాగౌసుద్దీన్,జి. హెచ్. యం.సి . అధికారులతో కలిసి రాక్ గార్డెన్ (సున్నం చెరువు పార్క్) అభివృద్ధి పనులను పరియవేక్షించారు, మార్నింగ్ వాకర్స్ మౌలిక వసతులు కల్పించాలని కోరగా ఎమ్మెల్యే తక్షణమే అధికారులకు నిధులు మంజూరు చేస్తామని దానికి తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే తులసినగర్ స్థానికుల పిలుపు మేరకు తులసి నగర్ కాలనీ వాసులతో కలిసి కాలనిలో పర్యటించారు. స్థానికుల వినతి పాత్రలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు నెలలుగా నీటి ఎద్దడితో బాధపడుతున్నారని, వీధి దీపాలు వెలగడం లేదని, బస్తీలో ఉన్నటువంటి ఆరు ట్రాన్స్ఫార్మర్ లకు ఫెన్సింగ్ వేయాలని, నిత్యం విద్యాబోధనకు వెళ్లే విద్యార్థులకు ప్రమాదకరంగా ఉందని తక్షణమే ఫెన్సింగ్ వేయించాలని, శిథిలావస్థకు చేరుకున్న





విద్యుత్ స్తంభాలను మార్చాలని, దోమలబెడదా వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారానికోసారైనా ఫాగింగ్ చేయించాలని, విధుల్లో స్వీపింగ్ సరిగా జరగడం లేదని ప్రతి రోజు స్వీపింగ్చేయించాలనికోరగాఎమ్మెల్యే అధికారులకు స్థానికులు కోరిన పనులను సత్వరమే చేయాలనీ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య,జిహెచ్ఎంసి అధికారులు ఈఈసత్యనారాయణ,ఏఈరంజిత్,జలమండలిఅధికారులు డి జి ఎం రవి, లైన్ మెన్ మొగులయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ బలరాం, వీర రెడ్డి, పిల్లి తిరుపతి, నాగుల సత్యం, సంజీవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, నూర్, జావీదుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా తక్షణమే ఇవ్వాలి

## -మేధాపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం
జనసముద్రం ప్రతినిధి :- కథనం జులై 10.

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల మేధపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ పాత్రికేయులతో మాట్లాడుతూ, రైతుభరోసా అంటే రైతుకు పెట్టుబడి సాయం. కానీ పత్తి విత్తనాలు వేసి నెల రోజులు గడుస్తున్నా రైతుభరోసా వేయకుండా రైతు భరోసాపేరిట ఊరికే జిల్లాల వారి కార్యమాలు అని చెప్పి. కాలం వెళ్ళాదిస్తుంది అని అన్నారు. ప్రభుత్వం. వెంటనే రైతుభరోసా వేసి రైతు భరోసా సదస్సులకు వెళ్లాలని ఇప్పటికే దళారుల దగ్గర డబ్బులు మిత్తికి తెచ్చుకుని పంటలు వేశారు. రెండుసార్లు కలుపు, దంతె పట్టారు ఒకసారి మసాలా వేశారు. రైతుభరోసా అంటే పంట పెట్టకముందే వేయాలని ఈసందర్భాంగా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్అన్నారు, మండలములో తక్షణమే రైతుభరోసా వేయకపోతే రైతులందరు ఏకమై మండల కేంద్రంలో పెద్ద ఎత్తున దర్నాలు చేస్తామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం సకాలంలో ఆదుకునేదిపోయి నెలలు గడుపుతుందని, వారు రైతుల పక్షాన ఆవేదన వ్యక్తంచేసారు.

# కార్మికుల హామీలను నెరవేర్చాలి



జనసముద్రం న్యూస్,జులై 10 మెదక్ చిన్నశంకరంపేట:
రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిఐటియు మండల నాయకుడు అజయ్ డిమాండ్ చేశారు. బుధవారం చిన్న శంకరం పేటలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆశా వర్కర్లతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తెచ్చి దేశ కార్మికుల పొట్ట కొడుతున్నారని, అదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నడుస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేటు కంపెనీలకు వత్తాసు పలుకుతూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించాడు. కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చట్టం అమలు చేస్తే దేశంలోని అనేక కార్మికులు లబ్ధి చేకూరుతుందని, కార్మిక చట్టాల నుండి ఐటీ పరిశ్రమలకు నాలుగు సంవత్సరాల నుండి మినహాయింపు ఇచ్చిందన్నారు.

అనంతరం ఎమ్మార్వో మన్నన్ కు వినతి పత్రం అందించారు.

కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు దేవమ్మ, ఊర్మిల, మీనా, బాలమణి, సిద్ధమ్మ, రాజమణి అనిత తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న ఆలయంలో అధికారులు పనితీరు. ?





జనసముద్రం న్యూస్

ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ 10 ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఎంతో పవిత్ర స్థలం ఉంది స్వామివారి బ్రహ్మోత్సవాల సమయంలో కళ్యాణ్ జరిపించు స్వామివారి పాదుకామండపం వద్ద గల కళ్యాణ మండపం స్వామి యాత్రలకు కనివిందు చేసే శిల్పాలు తగిన పరిశుభ్రత లేకపోవడం వలన వెలవెలబోతున్నాయి

యాత్రికులకు సూపర్ గా ఎంతో ఆకర్షణయంగా స్వామివారి కళ్యాణ మండపం కింద భాగంలో ఉన్న ఏర్పాటు చేసిన శిల్పకళా సౌందర్యాన్ని ఆ చుట్టుపక్కల చెత్త కుప్పలు మాదిరిగా ఉండటం వల్ల చుట్టూ చెట్లు పిచ్చి మొక్కలు సరేనా సెక్యూరిటీ లేకపోవడం వలన వెలవెలబోతున్న శిల్పకళా సౌందర్యమును సరైన సదుపాయం లేకపోవడం వలన వెలవెల పోతున్నాయి

శిల్పాల దగ్గర పిచ్చి మొక్కలు మొలిచి వాటి యొక్క అందాన్ని అందవిహీనంగా చేస్తూన్నాయి శిల్పాలు విరిగిన దాన్ని అతికించే ప్రయత్నం కూడా చేయని దేవస్థానం అధికారులు శిల్పాలు ఒక్క ముందు భాగం గార్డెన్ లాగా ఎంతో అందంగా చేయవలసిన ఈ ప్రాంతాల్ని అందరినీ మొక్కలతో చెత్త కాగితానితో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ మొదలైనవి దర్శనమిస్తున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ,

ఈ యొక్క కలపాలని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని భక్తులు పలువురు హాస్యానందం చేస్తున్నారు

దీనిపై దేవస్థానం అధికారులు స్పందించి గార్డెన్ ఎంతో అందంగా తీర్చిదిద్దాలని భక్తులు కోరుకుంటున్నారు,

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



జనసముద్రం న్యూస్, జులై 10 మెదక్ చిన్నశంకరంపేట:
సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ తెలిపారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాలు అందించకూడదని, ఓటీపీలు ఇతరులతో పంచుకోరాదని అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, విద్యార్థులు కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా కార్యదర్శి కర్రె పోచయ్య, పోలీసు సిబ్బంది, షీ టీం కళాబృందం సభ్యులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వినతి పత్రం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 10
మహబూబాబాద్ శాసనసభ్యులు. భూక్యా మురళినాయక్ ని కలిసి గత నాలుగు సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో వివిధ వర్గాల వారు నివాస స్థలాలు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని గత నాలుగు సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు కావునా తమ కాలనికి నీటి సౌకర్యం మరియు విద్యుత్ సౌకర్యం కల్పించి ప్రభుత్వపరంగా గుడిసె వాసుల కు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని మరియు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ఆదుకోవాలని మరియు విద్యుత్ సౌకర్యం కల్పించి ఉపాధి కల్పించాలని మరియు ఆదుకోవాలని వినతి పత్రం ఎమ్మార్పీఎస్ నాయకులు అందించారు "గౌతమబుద్ధ కాలనీ"అధ్యక్షులు. "దళితరత్న"సురుగు అయిల య్య మాదిగ మరియు కాలనీవాసులు. గంధం.శ్రీరాములు. శ్రీనివాసాచారి. కొమ్ము నారాయణ. చిర్ర జివయ్యా. హరీష్. నరేష్. సాయిలు. సాంబయ్య. భద్రయ్య. కుమారస్వామి. రజిత. శోబా. మంజుల. ఉపేంద్ర. రాజేశ్వరీ. వెంకటమ్మ. మరియమ్మ. తదితరులు పాల్గొన్నారు

# ప్రమోషన్లపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

యాదాద్రి భువనగిరి జిల్లా
జులై. 10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు హై స్కూల్ నుండి ప్రమోషన్లపై ఉన్నత పదవులపై వివిధ పాఠశాలలకు వెళుతున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుచిన్నరమేష్,మల్లయ్య,మెహర్మంగా,భూపతి రెడ్డి,సబిత,అరుణ ను గ్రామ ప్రజలు,విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండలఎంఈఓనాగవర్ధన్రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,తాజా మాజీ సర్పంచ్ లత రాజేష్ బాబు,తాజా మాజీ ఎంపీటీసీ బీబీనగర్ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల స్కూల్ చైర్మన్ ఎరుకల నవ్య,గ్రామపంచాయతీ ఈవో మంగమ్మ,భాషబోయిన



పెంటయ్య,దేశంశ్రీనివాస్,కడెం సాయిలు,రాజ మల్లేష్,రంగ గోపాల్,పంజాలశ్రీనివాస్గౌడ్,ఉపాధ్యాయునిఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆపరేషన్లో 3,20,000/- విలువ గల నల్ల బెల్లం, 35000/- విలువ గల పట్టిక పట్టుకున్న సీరోల్ మరియు సీసీఎస్ పోలీసులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 10
తేదీ 09/07/2024 సాయంత్రం సుమారు 07:30 గంటలకు సిరోలు క్రాస్ రోడ్డు నేషనల్ హైవే 365 పై సిరోలు పోలీసులు వాహనతనిఖీ లు చేస్తుండగా సుమారు 08:10 గంటలకు AP39UM5227 నంబర్ గల టాటా ఇంట్రా వాహనం ను తనిఖీ చేయగా దానిలో ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం పటిక బస్తాలు కనిపించగా ఆ వాహనం లో ఉన్న ముగ్గురు వ్యక్తులను విచారించగా వారి పేర్లు
1)మాలోత్రమేష్తండ్రిగురిజాలు,వయస్సు:30సంబీలు,కులం:లంబాడ,వృత్తి:వ్యవసాయం,R/oమాలోత్ తండా,H/o బీబీనాయక్ తండా,
2)బోడరాజు తండ్రి సీత్య వయస్సు:30 సం కులం :లంబాడ,వృత్తి:వ్యవసాయం,R/o బోడతండా,H/oబీబీ నాయక్తండా,
3)తీరుబిధుల తరుణ్ S/oవీర వెంకట సత్యనారాయణ, వయస్సు:21సం లు కులం:తూర్పు కాపు,వృత్తి:డ్రైవర్, R/oరాజాపుడిM/oజగ్గయ్యపేట,పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అను వారు
4)భూక్య రవీందర్ R/oవీరారం తండా మహబూబాబాద్
5) బోడ అనిల్ S/o వెంకట్రామ్,వయస్సు 30 సంలు ,కులం: లంబాడ R/o బొడ తండాH/o బిబినాయక్ తండా ల తో కలిసి నల్లబెల్లం వ్యాపారం చేస్తున్నామని రాజమండ్రి సమీపంలో 32 క్వింటాల నల్లబెల్లం,3 క్వింటాల పటికను కొనుగోలు చేసి తరుణ్ వాహనంలో చింతపల్లికి తీసుకవచ్చి చుట్టుపక్కల తండాల్లో విక్రయిస్తున్నామన్నారు వాహనం లో పట్టుబడిన నల్లబెల్లం విలువ 32 క్వింటాలకు 3,20,000,పటిక విలువ3 క్వింటాలకు35000 ఉంటుంది వెంటనే వాహనాన్ని అదుపులో కి తీసుకొని నింధులపై సిరోలు పోలీసుస్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది..

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

## సిపిఎం మండల కన్వీనర్ బైరం దయానంద్..



దామరచర్ల మండలం. జులై 10.(జనసముద్రం న్యూస్): దామరచర్ల మండల కేంద్రంలో కోరికల దినం సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో ర్యాలీనిర్వహించిసంబంధిత అధికారులకు మెమోరాండాలు ఇవ్వడం జరిగినది,ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని అదేవిధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఆశ కార్యకర్తలను పరీక్ష రాసే విధానాన్ని రద్దు చేయాలని కోరారు,అదేవిధంగా హమాలి కార్మికులు మరియు భవన నిర్మాణ కార్మికులకు ఉన్నటువంటి పెండింగ్ క్లైమ్ లన్ని కూడా త్వరగా పూర్తిచేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు,ఇంకా అనేక రకాల రంగాల కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలుమహేశ్వరి,జయమ్మ,గ్రామపంచాయతీమండల అధ్యక్షులువాడపల్లిశ్రీరాములు,ఎస్. కెజహీర్,నాగయ్య,జోలమ్మ మరియు ఆశ మండల కమిటీ సభ్యులు డి. శారద, మంగమ్మ,శ్రీదేవి,రమణకుమారి,జె. పద్మ,ఉస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అసలైన పెన్షన్ దారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి

## -రాష్ట్రంలోని ప్రతి ఎంపీడీవో కార్యాలయాల ముందు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

ఖానాపూర్ నియోజకవర్గం, జులై 10,
(జనసముద్రం న్యూస్):
రాష్ట్రంలో దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, వృద్ధులను గుర్తించి అసలైన వారికి పెన్షన్ ఇవ్వాలి. రాష్ట్రంలో వేల సంఖ్యలో డూప్లికేట్ పత్రాలతో పెన్షన్ తీసుకునేవారున్నారు. ప్రతి ఎంపీడీవో కార్యాలయం ముందు వైద్య శిబిరాలు అధికారుల వైద్యులచే చికిత్సలు నిర్వహించారు. జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామాల ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో పెన్షన్ తీసుకుని వారికి అధికారుల, వైద్యుల చికిత్సలు, తీసుకునే వారికి తగిన పరిష్కారాలు జరిపి అసలైన పెన్షన్ దారులను గుర్తించాలి. రాష్ట్రంలోకాంగ్రెస్ప్రభుత్వంఇచ్చినహామీనిప్రారంభించడానికిముందే తగిన పరిష్కారాలు చేసి, అసలైన వారికి మాత్రమే పెన్షన్ ఇచ్చేటట్లు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. స్పందించి ప్రతి జిల్లా కలెక్టర్లు వైద్య శిబిరాల కోసం ఆదేశం ప్రకటించాలని,మండలాలలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం ముందుకు వచ్చి ప్రభుత్వం తరఫున ఉచితంగా పరీక్షలు నిర్వహించుకున్న వారికి మాత్రమే, అసలైన పెన్షన్ దారులకు అందే విధంగా చూడాలి. రాష్ట్రంలో ఉచితంగా పెన్షన్ పొందుతున్న అసలైన పెన్షన్ దారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram